నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 09, మే 2024
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం






# సిండికేట్ మద్యం దందా ?

-మద్యం ప్రియులకు షాక్..
బీరు సీసా దొరకడం కష్టమే..
-టేకులపల్లి లో నాలుగు వైన్ షాపులు ఉండగా.. మూడు షాపులు కొనసాగింపు
-ఒక కౌంటర్ మొత్తం బెల్ట్ షాపులకే పరిమితం
-అధిక రేట్లకు మద్యం విక్రయాలు
-ప్రభుత్వ నిబంధనలు బేకతారు
-పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు
-క్యూలో మైనర్ కు మందు సరఫరా

2 లో..




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని వైన్ షాప్ యజమానులు ప్రజల ను దోచుకునేందుకు ఒకటి అయ్యారు. సిండికేట్ గా మారి బెల్ట్ షాపును ప్రోత్సహిస్తున్నారు. మండలంలో నాలుగు షాపులు కలిగి ఉండగా మూడు షాపులు మాత్రమే రిటైల్ కౌంటర్ నడుపుతున్నారు. ఇంకో షాపు బెల్ట్ షాప్ మాత్రమే అంకితమైంది.ప్రస్తుతం వేసవిలో తీవ్రమైన నీటి కొరత కారణంగా రాష్ట్రంలో బీరు ఉత్పత్తి తగ్గుముఖం పట్టింది.ఇదిలా ఉంటే మందుబాబులకు కూడా బీరు ఉత్పత్తి తీవ్ర నిరాశను మిగిల్చింది.



సూర్య
గురువారం 09, మే 2024

# సిండికేట్ మద్యం దందా ?



వేసవి భానుడు విజృంభించి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఒకవైపు వర్షాలు కురిసే పరిస్థితులు ఎక్కడా కనిపించడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో చల్లగా బీరు తాగి సేదతీరుదామనుకునే వారికి చేదు వార్త అనే చెప్పాలి. మండలంలో నాలుగు వైన్ షాపులు కలిగి ఉన్నాయి. వైన్ షాప్ లో బీర్ సీసా దొరకడమే కష్టమైంది. నాలుగు షాపులు కలిగిన మండలంలో సిండికేట్ షాప్ గా మార్చేశారు.వైన్ షాపు యజమానులు సిండికెట్ గా ఏర్పడి లిక్కర్ దందా సాగిస్తున్నారు. ఒక్కొక్క బీర్ సీసా పై ఎమ్మార్పీ పై అదనంగా రూ.30 ఎక్కువకు బెల్ట్ షాపులకు అమ్మడంతో బెల్ట్ షాపు నిర్వాహకులు ఇంకో రూ 30 లు కలిపి మొత్తం రూ 60 లకు విక్రయిస్తున్నారు. ఎలక్షన్ కోడ్ మర్చిపోయా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడంగానే వదిలేస్తున్నారు అని ప్రజలు మందుబాబులు మాటలు వినిపిస్తున్నాయి. ఎమ్మార్పీ కంటే అదనంగా బెల్ట్ షాపులకు అమ్ముతున్నారు. పైగా మద్యం షాపుల్లో కొన్ని రకాల మద్యం బ్రాడ్లు మాత్రమే లభ్యమవుతున్నాయి. బెల్టాపుల్లో మాత్రం అన్ని రకాల మద్యం విక్రయిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని బ్రాండ్లు వైన్ షాపుల్లో అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియుళ్లు కోరుతున్నారు. మద్యం వైన్ షాపు యజమానుల నుండి కొనుగోలు చేస్తూన్నట్లు తెలుస్తుంది. అధికారుల అండదండలతో రోజుకు లక్షల రూపాయల విలువగల మధ్యాన్ని బెల్టుషాపులకు తరలిస్తున్నారు. మండలంలో మంచినీళ్లు దొరకని గ్రామాలు ఉన్నాయి అంటే నమ్మొచ్చు గాని మద్యం దొరకని గ్రామాలు ఉండవనేది జగమెరిగిన సత్యం. గ్రామాల్లో మద్యం ఏరులై పారుతున్న సంబంధిత అధికారులు బెల్టు షాపుల నిర్వహణ అడ్డుకోవడంలో పూర్తిగా విఫలం చెందినట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి షాప్ లో మద్యం విచ్చలవిడిగా దొరకడం వల్ల మద్యం ప్రియులు ఎక్కడపడితే అక్కడ తాగి ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

**-దర్జాగా దందా... అధికారుల అండ ......!**

టేకులపల్లి మండలానికి నాలుగు మద్యం దుకాణాలు ఉండగా వైన్ షాప్ యజమానులు కుమ్మక్కై మూడు షాపులలో మాత్రమే రిటైల్ కౌంటర్ నిర్వహిస్తూ... ప్రత్యేకంగా నాలుగవ షాపు మాత్రం మొత్తం బెల్ట్ షాపులకే పరిమితం చేశారు. అందులో నుండి సరుకు మొత్తం బెల్ట్ షాపులకు హెూల్సేల్ గా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు .వైన్స్ యజమానులు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. పట్టించుకోవాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో తూలుతూ చూసీచూడ నట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రజలు మద్యానికి బానిసలుగా మారిపోతున్నారు . ఎక్కువ మంది మహిళలు వితంతువులుగా మారిపోతున్నారు.పట్టించుకోవాల్సిన పాలకులు అధికారులు చోద్యం చూడడం వల్ల ప్రజలకు భారీగా నష్టం జరుగుతుందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు జోక్యం చేసుకుని బెల్టుషాపులను మూసివేయాలని, అధిక ధరలకు విక్రయిస్తున్న మద్యం షాపుల యజమానులపై చర్యలు తీసుకోవాలని మహిళలు కోరుతున్నారు.

**-వైన్స్ లో నిల్......బెల్ట్ లో ఫుల్!**
**-కిరాణా షాపులే అడ్డా**

మరికొద్ది రోజుల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి. దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా వైన్స్ షాపుల నుంచి ఉదయం 10:30నుంచి రాత్రి 8 గంటల సమయాల్లో , గ్రామాల్లోని బెల్ట్ షాపులకు ఆటోలు, బైకుల ద్వారా యథేచ్ఛగా మద్యాన్ని బెల్ట్ షాపుల యజమానులు సరఫరా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్లో లో మద్యం కొందామంటే ఉండవు కానీ బెల్టు షాపుల్లో అధిక ధర తప్పడం లేదని వారు వాపోతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా బాక్స్ లో బీర్లు మారుస్తూ బెల్ట్ దుకాణాలకు తరలిస్తున్నారు.మద్యం ప్రియులకు సహాజంగానే బీర్లు అంటే ఎంతో మక్కువ. అదే వేసవికాలంలో లైట్ బీర్లు ప్రస్తుత పరిస్థితుల్లో అందుబాటులో ఉంటే ఇక ఆ సంతోషాన్ని చెప్పలేం. కాని లైట్, స్ట్రాంగ్బీర్లు బీర్లు దొరకక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతమనే చెప్పాలి. బీర్ల కోసం వైన్స్ ముందు క్యూ లైన్ లో నిలబడి కొందామన్న బీర్లు మాత్రం దొరకడం లేదు. తీవ్రమైన నీటి ఎద్దడి కారణంగా బీర్ల కొరత ఏర్పడగా ఒక వైన్స్ లో లైట్, స్ట్రాంగ్ బీర్లు దిగుమతి అయినప్పుడల్లా 20-30 బాక్సులు మాత్రమే వస్తున్నాయని వారు చెబుతున్న మాట. దిగుమతి అయిన బీరు బాక్సులను అధిక ధరలకు బెల్టు షాపులకు తరలించడంతో ఈ సమస్య వస్తుందని, వైన్స్లో దొరకట్లేదు బెల్ట్ షాపుల్లో మాత్రం అధిక ధరకు కొనుగోలు చేయకు తప్పడం లేదని మద్యం ప్రియులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-మద్యం మత్తులో చిత్తు అవుతున్న పల్లెలు..**
**మైనర్లే టార్గెట్‌గా అమ్మకాలు**

పచ్చని పొలాలు చల్లటి గాలులు కల్మషం లేని మనుషులతో ఆహ్లాదకరంగా ఉండే పల్లెల్లో మద్యం గొలుసు దుకాణాలు చిచ్చుపెడుతున్నాయి. అక్రమ ధనార్జనే ధ్యేయంగా కొంతమంది కేటుగాళ్ళు పల్లెల్లో వీధికో బెల్టు షాపులను ఏర్పాటు చేస్తూ మద్యం మత్తుతో మధ్యతరగతి బ్రతుకులను ఛిద్రం చేస్తున్నారు.నిత్యం ఒకరికి ఒకరు పలకరింపుతో ఎలాంటి వివాదాలు లేకుండా జీవించే పల్లెలు నేడు మద్యం మత్తులో తూగుతున్నయి. యదేచ్ఛగా నెలకొల్పిన బెల్టు షాపులు వల్ల మద్యం ఏరులై పారుతోంది.

-కిరాణా దుకాణాల మల్లే వీధికో బెల్టు షాపులు.

మండలంలోని గ్రామాలలో బెల్టు షాపు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదు.ఒక్కొక్క గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులు ఉన్నాయి అంటే బెల్టు షాపుల అక్రమ దందా ఏ విధంగా నడుస్తుంది అనేది అర్థం చేసుకోవచ్చు. వైన్ షాప్ లో మైనర్లకు మద్యం అమ్మడం నిషేధం అవ్వడం వల్ల వారికి బెల్టు షాపులు ఒక అవకాశంగా మారాయి.అర్ధ రాత్రి కూడా ఎప్పుడు అంటే అప్పుడు బెల్టుషాపుల్లో మద్యం దొరకడం వల్ల చిన్న పెద్ద అనే తేడా లేకుండా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి.ఉదయం లేచిన మొదలు రాత్రి పడుకునే దాకా ఏ సమయంలో అయినా మద్యం దొరకడం తో చాలా మంది యువత మద్యానికి బానిసలు అవుతున్నారు.ముఖ్యంగా యువతనీ ఆకట్టుకునే విధంగా వారు ఎక్కడ పార్టీ చేసుకుంటే అక్కడికి మందు సరఫరా చేస్తూ యువతను ఆకట్టుకుంటూ దందా నిర్వహిస్తున్నాడు.ఫోన్ పే, గూగుల్ పే లాంటి ఆన్లైన్ ఆప్ ల సహాయం తో పేమెంట్ చేసి లొకేషన్ షేర్ చేస్తే డైరెక్ట్ గా మద్యం సప్లై చేయడంతో పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు. బెల్ట్ షాప్ వలన వైన్ షాపు వలన తన పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా సంబంధించిన అధికారులు కళ్ళు తెరిచి పిల్లల భవిష్యత్తు కాపాడాలని తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.బెల్టుషాపులను అనుబంధంగా ఏర్పాటు చేసుకున్న వైన్ షాప్‌లను సీజ్ చేయాలని మైనర్ కుటుంబాలు అధికారులను కోరుతున్నాయి. అంతేకాకుండా బెల్టుషాపుల దందాకు అవకాశం ఇస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ప్రధానంగా వినిపిస్తుంది.



## మిత్ర పక్షాలు బలుపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డిని గెలిపించండి

**-కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కాన్వాస్**





కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- మున్సిపాలిటీ పరిధిలోని 23 వ వార్డు కూలి లైన్ లో మిత్ర పక్షాలు బలుపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ వార్డ్ కౌన్సిలర్ వై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా ఇంటింటికి తిరుగుతూ డోర్ టు డోర్ కాన్వాస్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ సభలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోనేరు చిన్ని, డాక్టర్ శంకర్ నాయక్,జేవీఎస్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, టిజెఎస్ నాయకులు శివప్రసాద్, సిపిఐ నాయకులు కూనంనేని భరత్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని కులాలు మతాల పేరుతో విచ్చినం చేయాలని, రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని, మతం పేరుతో శ్రీరాముని పేరుతో ఓట్లు కొల్లగొట్టి దేశ ఐక్యతకు భంగం కలిగించాలని చూస్తున్న బిజెపిని ఓడించాలన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్టాన్ని అప్పుల కుప్పలు చేసి ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి ప్రజలపై భారాలు మోపిన టిఆర్ఎస్ పార్టీని ఓడించి దేశం కోసం దేశ ఐక్యత కోసం రాజ్యాంగ రక్షణ కోసంమిత్రబక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ రఘురామిరెడ్డి ని గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మున్సిపల్ 23 వ ,వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాసరెడ్డి, వార్డు పెద్దలు కాంగ్రెస్ పార్టీ నాయకులు బూతు కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్నింగ్ వాకర్స్ ను ఓట్లు అభ్యర్థించిన పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) -మహబూబాద్ పార్లమెంటు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలతో కవిత గెలుపు కాంక్షిస్తూ భద్రాచలం లో పట్టణ%శీ%లో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి బుధవారం ఉదయం కూనవరం రోడ్డులో ఉన్న డిగ్రీ కాలేజీ గ్రౌండ్ యందు మార్నింగ్ వాకర్స్ ను కలసి కారు గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వమని ఆమె కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అబద్ధాల పార్టీ అని ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ చెప్పే బూటకపు మాటలను నమ్మవద్దని ఒక్క అవకాశం ఇస్తే భద్రాచల అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందని, హామీ ఇచ్చారు.భద్రాచలం ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే దిశగా టిఆర్ఎస్ పార్టీ పనిచేయబోతుందని కనుక మీ ఆడబిడ్డగా నన్ను ఆశీర్వదించమని ఆమె కోరారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ రామకృష్ణ ఆకో సునీల్ కుమార్ తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్యం, సెక్యులరిజం పరిరక్షణకు ఇండియా కూటమిని గెలిపించండి

**-పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి లకు బుద్ధి చెబుతాం**
**- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజాస్వామ్యం సెక్యులరిజం పరిరక్షణకు రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ఇండియా కూటమిని గెలిపించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం కోరారు. సీపీఐ బలపరచిన ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి విజయం కాంక్షిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం పలు వార్డులలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వనాథం మాట్లాడుతు పదేళ్ల బిజెపి పాలనలో ప్రజలు మతాల మధ్య చిచ్చులు చిచ్చులు పెట్టేందుకు ప్రయత్నించింది తప్పితే దేశ అభివృద్ధికి పాటుపడలేదని మల్ల బిజెపి ప్రభుత్వం వస్తే దేశం మరింత ప్రమాదంలో పడుతుందని అన్నారు. దేశంలో మోడీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో ఇండియా కూటమి భారీ మెజార్టీ సాధిస్తుందనీ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ప్రజా ఆదరణ కోల్పోయిన పార్టీలుగానే మిగులుతాయి అన్నారు. దేశంలో బిజెపి, రాష్ట్రంలో బీఆర్ఎస్ గడిచిన 10 సంవత్సరాలలో ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మిత్ర పక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘురాం రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, మండల కార్యదర్శి వీశంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, దుర్గిరాల సుధాకర్, వీ పద్మజ, శనగారపు శ్రీనివాసరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, ఎస్ కే పాషా, వై వెంకట్రామయ్య, కోరే కృష్ణ, గాలి పద్మ, లక్ష్మి, జకరయ్య, గణేష్, సురేష్, సత్యనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలంటూ నూకల రంగారావు ఆధ్వర్యంలో ప్రచారం





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- పాల్వంచ పట్టణంలో మార్కెట్ ఏరియాలో కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలంటూ నూకల రంగారావు ఆధ్వర్యంలో ప్రచారం చేసారు. ఈ క్రమంలో చిరు వ్యాపారస్తు దగ్గరికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేయాలని, అలాగే మార్కెట్ ఏరియాలో ర్యాలీగా వెళ్లి ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. 13వ తారీకు జరగబోయే పార్లమెంటు ఎలక్షన్ లో అభ్యర్థిని హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ నాయకులు, యువజన నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

**-డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-ప్రజా సంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనా సాగిస్తున్నదని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయం అని డిసిఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శివారు గ్రామాలలో కొత్వాల విస్తృతంగా ఎన్నికల ప్రచారం గావించారు. శివారు గ్రామాలైన పెటచెరువు, పిల్లవాగు, కొత్తూరు, గుడిపాడు, బంగారుజాల, శ్రీనివాస కాలనీ లలో జరిగిన కార్యక్రమాల్లో కొత్వాల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే నేరవేర్చిందనీ, కాంగ్రెస్ కే అభివృద్ధి సాధ్యం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ జరబన సీతారాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ పులి సైదులు విస్తృత ప్రచారం

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-మహాబుబాబాద్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఇల్లందు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు ఆధ్వర్యంలో మండలంలోని బాలాజీ నగర్ గ్రామపంచాయతీలో పార్టీ శ్రేణులతో పెద్ద ఎత్తున బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. గడపగడపకు ప్రచారం నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి సైదులు మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపు ఖాయమని,ప్రజల స్పందనే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గూడ. బాబూరావు, ఆర్. పోషయ్య,ఆర్. రామస్వామి, షేక్ కుర్షిత్, బి.పాషా,జయ, బోడ హమ్ము, కేత రాణి, కుమార్, మల్లికంబ, నాగ రాణి, రాంబయమ్మ వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ హరిప్రియ,దిండిగాల జోరు ప్రచారం



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మహబూబాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని కవిత గెలుపును కాంక్షిస్తూ ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయకత్వంలో బుధవారం పట్టణంలోని 16 వార్డు నందు జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తో పాటు తెలంగాణ రాష్ట్ర సమితి ఫౌండర్ దిండిగాల రాజేందర్, టిఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు జెకే శ్రీను , యువజన నాయకులు గిన్నారపు రాజేష్, టిఆర్ఎస్ పార్టీ వార్డు కమిటీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను అధికారంలోకి రావడానికి ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అమలు గాని దొంగ హామీలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఆనాటి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ పాలనకి ఈనాటి కాంగ్రెస్ పార్టీ పాలనకి వ్యత్యాసం చూపుతూ ముఖ్యంగా కాంగ్రెస్ పాలనలో విద్యుత్ కోతలు, తాగునీరు, సాగనీరు, లేక ప్రజలు, రైతన్నలు పడుతున్న అవస్థలను తెలియజేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించి బిఆర్ఎస్ పార్టీ మహబూబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవిత అత్యధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి,రాచపల్లి శ్రీను,గడ్డి శీను, మైనార్టీ నాయకులు చాంద్ పాషా, వార్డు నాయకులు ఈదుల ముత్తయ్య,శనిగరపు శ్రీరామ్, కుక్క రాము, ఎస్కే శుభాన్, స్వరూప, రేణుక, అనిత, సత్యవతి, ధనలక్ష్మి, సంగీత, గీతా బాయ్, శారద, భారతి,రాకేష్ పాల్గొన్నారు.



## కాంట్రాక్టర్స్ కాలనీలో దొంగల బీభత్సం

**-జెన్కో ఏడి ఇంట్లో తాళం పగలగొట్టి చోరీ**
**-14 తులాల బంగారం నగదు అపహరణ**





పాల్వంచ,సూర్య (మేజర్న్యూస్)- పాల్వంచ కాంట్రాక్టర్ కాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో దొంగతనం జరిగిన ఘటన మంగళవారం అర్ధరాత్రి జరిగింది. కాంట్రాక్టర్స్ కాలనీ ఉదయ్ కుమార్ ఆమె భార్య కేటీపీఎస్ ఏడిగా పనిచేస్తున్నారు. వారు వ్యక్తిగత పనుల వల్ల ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దొంగలు తాళాలు వేసి ఉన్న ఇంట్లో మెయిన్ డోర్ పగలగొట్టి మరి దొంగతనానికి పాల్పడ్డారు. బుధవారం ఉదయం ఇంటి మెయిన్ డోర్ తాళాలు పగులు తొట్టి కనిపించడంతో గమనించిన స్థానికులు వెంటనే విషయాన్ని ఇంటి యజమానికి తెలియపరచారు. వారు వచ్చి చూడగా ఇంట్లో భద్రపరిచిన 14 తులాల బంగారం, నగదు ఎత్తుకెళ్లినట్టుగా గుర్తించారు. వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వెంటనే స్పందించి ఫ్లూ టీం రంగంలో దిగి దర్యాప్తు చేస్తున్నారు. ఇదే తరహాలో అదే రోజు అర్ధరాత్రి బోర్వెల్ వెంకటేశ్వర్ ఇంట్లో కూడా దొంగతనం జరిగినట్టు స్థానికులు తెలిపారు.

# రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా**





కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)– రైతులకు సరిపడా విత్తనాలు, ఎరువులు అందువటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా పేర్కొన్నారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాలో రాబోయే వర్షాకాలం సీజన్ కు సంబంధించిన విత్తనాలు,ఎరువుల ఏర్పాటు ప్రణాళిక సమాయక్త సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో సాగు విస్తీర్ణం ఆధారంగా కావాల్సిన పత్తి, మొక్కజొన్న, మిర్చి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. విత్తనాల కొరత లేకుండా చూడాలని, పత్తి విత్తనాలను గరిష్ట అమ్మకం ధర రూ 864 /- ప్యాకెట్ చొప్పున మాత్రమే అమ్మాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే సంబంధిత డీలర్లపై చట్టవరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వ్యవసాయశాఖ అధికారులు నాణ్యమైన విత్తనాలను రైతులు సాగు చేసేలా రైతు వేదికలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే వాన కాలంలో సాధారణ వర్షపాతం నమోదయ అవకాశాలు ఉన్నాయని, కావున సాగు విస్తీర్ణం పెరుగుతుందని దానికి అనుగుణంగా విత్తనాలను ప్రణాళికాబద్ధంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ, డీలర్లను ఆదేశించారు. డీలర్లు విత్తనాలను అమ్మేటప్పుడు రైతులకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని సూచించారు. రైతులు లూజుగా విత్తనాలను, గుడ్డ సంచుల్లో విత్తనాలను కొనుగోలు చేయరాదని కోరారు.వ్యవసాయ శాఖ అధికారులు విత్తనాల నమూనాలను సేకరించి విశ్లేషణ ప్రకారం విత్తనాలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకంలో చెరువులలో పుడుక తీసిన మట్టిని పంటచేయులకు వాడుకునే లాగా రైతులను అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల అధికారి సూర్యనారాయణ, జిల్లా సహకార శాఖ అధికారి ఖుర్షీద్, జిల్లా డివిజన్ స్థాయి వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, విత్తనాలు, ఎరువుల డీలర్లు పాల్గొన్నారు.

# ఎన్.డి.ఎ కూటమి దాని మిత్రపక్షాలను ఓడించండి.- బి. రామ్ సింగ్.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్.డి.ఎ కూటమిని దాని మిత్రపక్షాలను ఓడించాలని విప్లవ సంస్థలకు విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు బి రాంసింగ్ తెలిపారు. దేశంలో 18వ సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న వేళ బిజెపి నాయకత్వాన గల ఎన్.డి.ఎ కూటమి మూడవసారి విజయాన్ని సాధించాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని 400 స్థానాలు గెలుపొంది దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చాలని చూస్తుందన్నారు. ఇప్పటికే బీజేపీ దేశంలో పార్లమెంటరీ నియంతృత్వాన్ని అమలు చేస్తూ రైతులకు వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చి దేశ రైతాంగం నడ్డి విరిచిందని, కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కార్మిక కోడ్లు తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాల రాసిందనిఆయన విమర్శించారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ వ్యవస్థకు ధారా దత్తంగా అప్పగించాడని మతం మత్తు చల్లుతూ ప్రజల మధ్య మత విద్వేశాలను రెచ్చగొడుతున్నారని, దేశంలో లౌకిక అనే పదానికి తావు లేకుండా ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తూ ఎదురు తిరిగే వారిని నిర్బంధిస్తూ విప్లవకారులను ఎన్ కౌంటర్ పేరా హత్యలు చేస్తున్నారన్నారు. బిజెపి కార్పొరేట్ వ్యవస్థను బాగు చేయడానికి తప్ప ప్రజల కోసం కాదని అందుకే బిజెపికి తగిన గుణపాఠం చెబుతూ ఎన్.డి.ఎ కూటమిని ఓడించాలని విప్లవ సంస్థలకు, విప్లవకారులకు ఓట్లు వేసి గెలిపించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు సనప పుమ్మయ్య, సిపిఐ (ఎం–ఎన్డీ) జిల్లా నాయకుడు పాపారావు, పట్టణ నాయకుడు బిఎన్ కాంతారావు, పిడిఎస్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ సాంబ, జిల్లా కోశాధికారి జె గణేష్ పాల్గొన్నారు.

# మోసపూరిత మాటలకు మోసపోవద్దు..

**-నామా గెలుపే మన లక్ష్యం..**
**-బిఆర్ఎస్ గెలుపు కోసం ప్రచారం..**
**-మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మోసపూరిత మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి గద్దెక్కిన కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోయినపల్లి సుధాకర్ రావు అన్నారు. మండల పరిధిలోని భీమునిగూడెం పంచాయతీ కొండాయిగూడెం గ్రామంలో బుధవారం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీల వద్దకు మండల అధ్యక్షులు యువజన నాయకుడు వేముల హరీష్ తో కలిసి వెళ్లి ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరావు ను గెలిపించాలని ప్రచారం చేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు అంటూ గద్దెనెక్కి ప్రజలను మోసం చేశారని, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యారని, రైతులు, కూలీలు, ఆటో డ్రైవర్లు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని వారికి పార్లమెంట్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తగిన బుద్ధి చెప్పాలని ప్రచారం చేశారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో ఒకటో నెంబర్ గుర్తు నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి గోపీనాథ్, వద్ది వెంకటేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

–నామా గెలుపే మన లక్ష్యం:– ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరావు గెలిపే మన లక్ష్యమని ఎంపీటీసీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈవీఎస్ బ్యాలెట్ మిషన్లో నామా నాగేశ్వరావు క్రమ సంఖ్య ఒకటో నెంబర్ పై ఓటు వేయాలని నమూనాను ప్రజలకు చూపిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను విస్మరించిందని ,నమ్మించి మోసం చేసిన పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రమేష్, పర్సా మాధవరావు, చల్ల రాంబాబు, ఇటుకల సత్యనారాయణ, ఇనుపనూరి రాంబాబు, పెద్దగౌండ్ల పుల్లారావు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

# బీఆర్ యస్ అభ్యర్థి నామా గెలుపుకోసం మాజీ యంఎల్ఏ లు మెచ్చా, తాటి విస్తృత ప్రచారం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – ఈ నెల 13 వ తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలలో బీ ఆర్ యస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కోసం అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ యంఎల్ఏ లు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు మండలంలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలపరిధిలోని మందలపల్లి, మండలకేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామి కూలీల వద్దకు వెళ్ళి ఎండలో పని చేస్తున్న కూలీలకు చల్లటి పానీయాలను అందించి కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించిన మోసపూరిత విధానాన్ని తెలియచేస్తూ బూటకపు వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ తీరును తెలిపారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని వివరించారు. ఈ దిశలోనే కుల మతాలు మధ్య చిచ్చు పెట్టె బీజేపీ పార్టీని తుంగలో తొక్కాలని ప్రజలకు తెలిపారు. రానున్న న్నికలలో నామా నాగేశ్వరరావు ను అత్యధిక మెజార్తితో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, దిశా కమిటీ జిల్లా సభ్యులు గారపాటి సూర్యనారాయణ,జిల్లా రైతు సమన్వయ సభ్యులు దారా యుగంధర్,మందలపల్లి ఎంపీటీసీ దేవరపల్లి అజేయ్ కుమార్,కోప్షన్ సభ్యులు షేక్ బుడే, తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డా భాస్కరరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపును కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డా భాస్కరరావు ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలోని మొద్దుల గూడెం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ నెల 13 వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి ని అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని దొడ్డా భాస్కరరావు ఓటర్లను కోరారు. రైతు సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్ లో ఖమ్మం ఉమ్మడి జిల్లా వాణి ని వినిపించడానికి రఘురామిరెడ్డి ని లోక్ సభకు పంపించాలని ఈ దిశలో అభ్యర్థి ని గెలిపించాలన్నారు. ఈ ప్రచారం లో సిపిఎం మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు..

## వృద్ధులకు,వికలాంగులకు, ఇంటి వద్దే పోలింగ్...

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..**

ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా వయోజనులు మరియు వృద్ధులను ఇంటి నుంచి పోలింగ్ స్టేషన్ కి మరియు పోలింగ్ స్టేషన్ నుంచి ఇంటికి రవాణా చేయుటకు కూసుమంచి మండలానికి మొత్తం 58 ఆటోలు ఎన్నికల సంఘం తరపున కేటాయించబడినవి. కూసుమంచి మండలంలో సాక్ష్యం ద్వారా 1580 మంది ఈ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకున్నారని కూసుమంచి మండలం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇందులో 1079 మంది వికలాంగులు కాగా 501 మంది వయోజనులు ఉన్నారు. ఈ 1580 మందికి ఎన్నికల రోజున ఓటు వేయడానికి ఇంటి నుంచి పోలింగ్ కేంద్రం వరకు 58 ఆటోలలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించబడునని ఎంపీడీవో తెలిపారు.

## సూర్యదేవర బాలకృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**వైరా.సూర్యమేజర్ న్యూస్:**

ఖమ్మం జిల్లా వైరా మండలం,గండగలపాడు గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమితులైన హైకోర్టు న్యాయవాది సూర్యదేవర బాలకృష్ణ ను వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ గ్రామస్తులు ఘనంగా సన్మానించారు గత రెండు దశాబ్దాలుగా హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న సూర్యదేవర బాలకృష్ణను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ లీగల్ సెల్ వైస్ చైర్మన్ గా నియమించారు లీగల్ వైస్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణను స్వగ్రామం వైరా మండలం గండగల పాడు గ్రామంలో గ్రామస్తులు ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బాలకృష్ణను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సేవలందించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతో కృషి చేశారని అన్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పించారని అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రాంపూడి రోశయ్య, శీలం వెంకట నర్సిరెడ్డి, నాగ సీతారాములు,పట్టణ అధ్యక్షులు సీతారాములు, కౌన్సిలర్ నందిని, కర్నాటి హనుమంతరావు, కట్ల సంతోష్, మచ్చ వెంకటేశ్వరరావు, పొదిలి హరినాథ్,మట్టూరి కృష్ణారావు,జానీ,పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్ ఆర్ ఆర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి .

## తప్పిపోయిన ఎద్దు మాంసం దుకాణంలో ప్రత్యక్షం...

**పిర్యాదు చేసిన బాధితుడు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే8)కారేపల్లి మండలం గిద్దవారిగూడెం రైతు కి చెందిన ఎద్దు తప్పి పోగా అది ఇల్లందులోని మాంసం దుకాణంలో ప్రత్యక్షం అయింది. దీంతో బాధితుడు కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు. బాధితుని కథనం ప్రకారం గిద్దవారిగూడెంకు చెందిన తెల్లగొర్ల వీరబాబు తన దుక్కిటెద్దును ఈనెల 2వ తేదిన మేతకు గ్రామ సమీపంలోని చేనులో తోలాడు. రోజు ఇంటి వచ్చే ఎద్దు మధ్యాహ్నం అయిన రాక పోవటంతో చేనులో చుట్టు పక్కల వేతికాడు. అయినా ఫలితం లేదు. ఈక్రమంలో ఇల్లందులోని మాంసం దుకాణంలో ఎద్దు ఉందని తెలుసుకున్న బాధితుడు అక్కడి వెళ్లిచూడగా అది తనదిగా గుర్తించాడు. దీనిపై బాధితుడు బుధవారం కారేపల్లి పోలీసులకు పిర్యాదు చేశాడు.



# కాంగ్రెస్ రైతు పక్షపాత పార్టీ

**ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తాం**

**రైతులు అధైర్య పడొద్దు**

**ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతుల అధైర్య పడవద్దు అని ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీ చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసాని ఇచ్చారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం కిసాన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు.. నిన్న మొన్న కురిసిన వర్షాలతో నష్టపోయిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇకపై రానున్న రోజుల్లో రైతుల పంటలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లిస్తుందని, రాబోయే బడ్జెట్ సమావేశం తర్వాత రైతులకు ఇచ్చిన హామీ రైతు భరోసా కింద 15000 ఇస్తామని అన్నారు. అనంతరం ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ హయాంలోనే రైతులకు ఉపయోగపడే ఎన్నో బహుళార్ధ సాధక ప్రాజెక్టులను నిర్మించడం జరిగిందని ఉచిత విద్యుత్ కరెంటు ఎన్నో సంక్షేమ పథకాలను రైతులకు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి ఖమ్మం పార్లమెంటు స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారం వచ్చిన కొద్ది రోజుల్లోనే ఇచ్చిన హామీలను అమలుపరిచే బాధ్యత తీసుకొన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. రాజకీయపరంగా ఖమ్మం జిల్లా ఎంతో చైతన్యవంతమైన జిల్లా అని అన్నారు. ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట అని మరో మారు నిరూపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి రామసాహాయం రఘురామిరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఈరోజు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పపి సి సి సభ్యులు జిల్లా ఓ.బి.సి.సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మాజి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజి జిల్లా రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు నల్లమల వేంకటేశ్వర్లు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియేలు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా కాంగ్రెస్ నాయకురాలు మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర ఓ.బి.సి.సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు, మాజి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు పోరిక లక్ష్మీ భాయి, గుత్తా ద్రౌపది, బాణోత్ వినోద, మందపల్లి నాగమణి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కొంట్టేముక్కల నాగేశ్వరరావు, కోటేరు నర్సిరెడ్డి జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన జిల్లా కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గం,మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్పాట్ బృందాలు అప్రమత్తంగా పని చేయాలి

**జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతమ్**

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**





ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి, శంకర నంద్ మిశ్రా లతో కలిసి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో రిటర్నింగ్ అధికారి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ ప్రక్రియకు దగ్గర్లో ఉన్నట్లు, స్వేచ్ఛ, న్యాయబద్ధ ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలన్నారు. పోలింగ్ కు ముందు సైలెన్స్ పీరియడ్ లో నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పటిష్ట నిఘా పెట్టాలన్నారు. సీజర్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో ప్రతిఒక్కరు సమానమని, ప్రతిఒక్కరికి సమాన అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. ఫంక్షన్ హాళ్లు, గోడౌన్ల తనిఖీలు చేపట్టాలన్నారు. ఎస్ఎస్టి చెక్ పోస్టుల పర్యవేక్షణ చేయాలన్నారు. జనసమ్మర్దం ఉన్న అవాసాల్లో, వీధుల్లో, గల్లీల్లో తిరుగుతూ నిఘా పెట్టాలన్నారు. వాహనాలకు అమర్చిన పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా ప్రజల్లో ఎన్నికల పట్ల అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ రోజున ఫ్లయింగ్ స్క్వాడ్ పాత్ర ఎంతో కీలకమని, వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాల వద్ద పహారా చేయాలని ఆయన అన్నారు. పోలింగ్ టర్నోవర్ తక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాల పరిధిలో పర్యటించి, సమస్యలు ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రలోభపెట్టడం చేస్తే, క్విక్ రెస్పాన్స్ టీమ్ కి సమాచారం ఇచ్చి, వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రైల్వే స్టేషన్లలో తనిఖీలు చేపట్టాలని, గూడ్స్ సెక్షన్ లోను తనిఖీలు చేయాలని ఆయన అన్నారు. ఫంక్షన్ హాళ్ళల్లో శుభ కార్యాలు, ఇతర ఫంక్షన్లు కాక, కుల సంఘాల సమావేశాలు, ఫేక్ ఫంక్షన్లు దృష్టికి వస్తే సదరు ఫంక్షన్ హాల్ యజమాని, ఫంక్షన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని అన్నారు.

వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణసామి మాట్లాడుతూ, ఓటర్ల ఫిర్యాదులకు వెంటనే స్పందించి, పరిష్కరించాలని, ఫిర్యాదు పరిష్కారం అవుతుందనే నమ్మకం ఓటర్లలో కల్పించాలని అన్నారు. సున్నిత ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల సందర్శన చేస్తూ ఉండాలన్నారు. ప్రచార వాహన అనుమతులు తనిఖీ చేయాలన్నారు. వైన్స్, బార్ లపై దృష్టి పెట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలు పెంచాలన్నారు.

వ్యయ పరిశీలకులు శంకర నంద్ మిశ్రా మాట్లాడుతూ, ఎక్స్పెండించర్ సెన్సిటివ్ జోన్లు, స్లమ్ ప్రాంతాలు గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల్లో డబ్బు, మద్యం, ప్రలోభాల నియంత్రణ కై చర్యలు తీసుకోవాలని అన్నారు.

సి-విజిల్ యాప్ ఫిర్యాదులపై ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో సమీక్షించారు. ఈ సమావేశంలో కంట్రోల్ రూమ్ నోడల్ అధికారి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఏ. శ్రీనివాస్, వ్యయ నోడల్ అధికారి, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలవిగాని హామీలతో కాంగ్రెస్ మోసం

**సంక్షేమం పాలన అందించిన కేసీఆర్**

**వర్షం దెబ్బతో బీఆర్ఎస్ ర్యాలీ రద్దు**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి మే8 )అలవికాని ఆరుగ్యారంటీల హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం చేసిందని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు లు విమర్శించారు. మంగళవారం రాత్రి కారేపల్లిలో జరగాల్సి రోడ్ షో వర్షంతో రద్దు అయింది. రోడ్ షో కు వచ్చిన టీడీపీ శ్రేణులు చెల్లచెదురైనారు. అయినా నామా రోడ్ షో కోసం కార్యకర్తలు తడుస్తూనే కారేపల్లిలో వేచి ఉన్నారు. కారేపల్లిలోని అంబేద్కర్ సెంటర్ లో కార్యకర్తల నుద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కేసిఆర్ కుందన్నారు. ధాన్యాగారంగా బాసిల్లిన తెలంగాణను కరువురాష్ట్రంగా మారుస్తున్నారన్నారు. రైతుల ధాన్యానికి రూ.500 బోనస్ బోగస్గా మార్చారన్నారు. కళ్యాణలక్ష్మిలో తులం బంగారం, యువతులకు స్కూటీలు ఏమైందని ప్రశ్నించారు. కాంగ్రెస్ వీ 420 హామీలు తప్ప ప్రజలకు ఇచ్చేవి కావన్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడబోతోందని దానిలో బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించనుందన్నారు. స్థానికుడిని గెలిపించుకోని అభివృద్ధికి బాటలు వేసుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ ఎన్నికల పర్యవేక్షకులు ఆర్జెసి.కఅష్ణ, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ బానోతు మదన్లాల్, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, ఎంపీపీ మాలోత్ శకుంతలకిశోర్, జడ్పీటీసీ వాంకుడోత్ జగన్, మాజీ జడ్పీటీసీ ఉన్నం వీరేంధర్,నాయకులు హన్మకొండ రమేష్,గౌసుద్దీన్,డొంకెన రవీందర్,అడపా పుల్లారావు, జూపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేద్దాం. అభివృద్ధికి బాటలు వేద్దాం





## జిల్లా కార్యదర్శి నాయుడు, మండల అధ్యక్షుడు పాలకొల్లు

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, బిజెపికి ఓటు వేద్దాం, అభివృద్ధికి బాటలు వేద్దాం అనే నినాదంతో ఓటర్లను చైతన్యం చేశారు బిజెపి నాయకులు. మండల పరిధిలోని గౌరిగుడెం,సిద్దారం, నారాయణపురం,రుద్రాక్ష పల్లి,బుగ్గపాడు తదితర గ్రామాలలో మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు, ఇంటింటికి తిరిగి ప్రచారాలు, కూలీలతో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు, గత ప్రభుత్వాల పాలనలో ఖమ్మం జిల్లా అభివృద్ధిలో ఆగమైందని, కేంద్ర ప్రభుత్వం మద్దతు ఉన్న గత నాయకులు ఖమ్మం జిల్లాలో ఎటువంటి శాశ్వత అభివృద్ధి పనులను నిర్మించలేదన్నారు, జిల్లాలో దశమ భాగం సాగులో ఉన్న పామాయిల్ రైతులను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు విఫలం చెందాయన్నారు, రానున్న ఎన్నికలలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తాండ్ర వినోద్ రావు కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే, కాబోయే ప్రధాని నరేంద్ర మోడీ అండతో ఖమ్మం జిల్లాలో పామాయిల్ బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా, గోదావరి జలాలను తీసుకొచ్చి ప్రజలందరకు అందించడం జరుగుతుందని, జిల్లా వాసుల చిరకాల కోరిక కొవ్వూరు, సత్తుపల్లి కి రైల్వే లైన్ మంజూరు చేయించడం జరుగుతుందన్నారు . ఖమ్మం పువ్వు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రామ సహాయం రఘురామిరెడ్డిని బారి మెజారిటీతో గెలిపించాలి

## కాంగ్రెస్ యువ నాయకుడు జివ్వాజి నాగరాజు

**వైరా సూర్య మేజర్ న్యూస్:–**



ఖమ్మం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జవాజి నాగరాజు అన్నారు .ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని ,కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రంలో మరింత సంక్షేమం పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సాయం రఘురామిరెడ్డి చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు, ఈనెల 13న పోలింగ్ కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు సింబల్ పై ప్రతి ఒక్కరూ ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయాలని ఆయన అన్నారు.

# బిజెపి దత్త పుత్రిక బి.ఆర్ఎస్

## కాంగ్రెస్ కే మా మద్దత్తు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

బిజెపి దత్త పుత్రిక బి.ఆర్.ఎస్ అని రానున్న ఎన్నికలలో బి.జే.పి, బి.ఆర్.ఎస్ లను పాతరేస్తూ కాంగ్రెస్ పార్టీకి పట్టం కడతామని జాతీయ బి.సి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం పట్టణంలోని ఎం.ఎల్.ఏ మట్టా రాగమయి దయానంద్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒకటేనని గత పది సంవత్సరాలుగా కేంద్రం, రాష్ట్రంలో ఈ రెండు పార్టీలు బీసీలకు చేసేందేమి లేదని, భవిష్యత్తులో చేస్తారని ఆశలు కూడా లేవని అందుకే బడుగు ,బలహీన వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని కాబట్టి మా పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందన్నారు. గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం బీసీలను, దళితులను, గిరిజనులు, ఉద్యోగులను అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని కాబట్టే కేసిఆర్ కోటని బద్దలు కొట్టి రాష్ట్రంలో ప్రజలు ప్రజా సంక్షేమ పరిపాలన అందించే కాంగ్రెస్ పార్టీనీ అధికారంలోకి తీసుకు వచ్చారని ఆయన



తెలిపారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి మాట్లాడుతూ జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కులాల వారీగా జనగణ చేస్తుందని, ఆ విధంగా చేయటం వల్ల భవిష్యత్తులో చట్టసభల్లోకి బీసీలు వచ్చే అవకాశం పెరుగుతుందని బీసీల జనాభా ఎంత ఉందో దేశంలో కూడా ఒక స్పష్టత వస్తుందని తద్వారా చట్టసభలో రిజర్వేషన్లు వచ్చి బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు సత్తుపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, సత్తుపల్లి మండల అధ్యక్షులు పామర్తి నాగేశ్వరరావు , జిల్లా నాయకులు రంగారావు , రజక సంఘం సత్తుపల్లి టౌన్ అధ్యక్షులు విరివాడ నాగభూషణం , టోపీ శ్రీను ,కమల్ పాషా ,మానుకోట ప్రసాద్, కిషన్ సెల్ జిల్లా కార్యదర్శి సాయి శ్రీనివాస్, ఆనంద్ , వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిజెపి ప్రచారం



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షుడు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో పెనుబల్లి కుప్పెనగుంట్ల, ముత్తగూడెం, తుమ్మలపల్లి, బయన్నగూడెం గ్రామాల్లో ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేస్తున్నటు తాండ్ర వినోద రావు విజయాన్ని ఆకాంక్షిస్తూ గడపగడపకు ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు, జిల్లా అధికార ప్రతినిధి పడగల మధుసూదన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి భవాని, శంకర్, ఎస్సి మోర్చా మండలాధ్యక్షుడు పేర్ల మహేష్, తల్లాడ వెంకన్న, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదికారం కోసం మతవిద్వేషాలు

## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి విజయానికి కృషి..సీపీఐ

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మే8 )అధికారం కోసం బీజేపీ మతవిద్వేషాలు రెచ్చగడుతుందని సీపీఐ వైరా నియోజవర్గ ఇంచార్జీ యర్ర బాబు విమర్శించారు.బుధవారం కారేపల్లిలో మండల కార్యదర్శి బోళ్ల రామస్వామి అధ్యక్షతన జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ ప్రజలపై మోయలేని భారాలు వేస్తూ తన కార్పొరేట్ మిత్రులకు రాయితీలు ఇస్తుందన్నారు. సంపద ప్రజలకు పంచాల్సిన ప్రభుత్వం,తన అనుగుల్కైన ఆదాని, అంబానీలకు దోచిపెడుతుందని విమర్శించారు.పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు విపరీతంగా పెరగటంతో నిత్యావసర ధరలు సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయన్నారు.మోడీ ప్రభుత్వంపై వ్యతిరేకతను దృష్టి మళ్లించటానికి మతాలు,సరిహద్దుల వద్ద పాకిస్తాన్, చైనా అక్రమణలు అంటూ రెచ్చగొట్టు పనులు చేస్తున్నారన్నారు. ఈనెల 13న జరుగు పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రాఘురాంరెడ్డికి మద్దతు ఇచ్చామన్నారు.



# చిన్న విత్తనం మహావృక్షమైంది..

## వందలాదిమంది చిన్నారులకు సంకల్ప నీడనిస్తోంది

## ఈ సేవలు మరింత విస్తృతం కావాలి

## ప్రభుత్వ మెడికల్ కాలేజీ సూపరింటెండెంట్ కిరణ్, ఆర్టీసీ వైద్యాధికారి ఎ.వి.గిరిసింహారావు

## సంకల్ప ఆధ్వర్యంలో ప్రపంచ తలసేన దినోత్సవం

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

పదిహేనేళ్ల క్రితం నలుగురు ఐదుగురు చిన్నారుల కోసం సేవా కార్యక్రమాలు ప్రారంభించేందుకు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వేసిన చిన్న విత్తనం నేడు మహావృక్షమైందని ప్రభుత్వ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ రుడావత్ కిరణ్, ఆర్టీసీ సీనియర్ వైద్యాధికారి ఎ.వి.గిరిసింహారావు అన్నారు. బుధవారం ఖమ్మంలోని గుప్త కోణార్క్



హెూటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మంజిల్లాతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో తలసేమియాతో బాధపడుతున్న వందలాదిమంది చిన్నారులకు వైద్యసవలు అందించడం గొప్ప విషయమన్నారు. వైద్యుల సహకారం, సంస్థ బాధ్యుల చేయూతతో తలసేమియా చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని అన్నారు. డాక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ తలసేమియాపై విస్తృత ప్రచారం చేయాలని, వ్యాధి నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు సంకల్ప సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ఐఎంఏ తరుపున చిన్నారులకు సేవా కార్యక్రమాలకు నిర్వహిస్తామని, చిన్నారులకు, సంస్థకు అవసరమైన సహకారం అందిస్తామన్నారు. సంస్థ బాధ్యులు పి.అనిత మాట్లాడుతూ సంకల్ప ఆధ్వర్యంలో 250 మంది పిల్లలకు ఉచిత మెడిసిన్, రక్తం అందజేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 11 మంది చిన్నారులకు బోన్‌మ్యారో చికిత్స చేయించామని, ఎనిమిది మంది చిన్నారులకు తలసేమియా ఫ్రీ అయ్యారని తెలిపారు. అంతకు ముందు తలసేమియా వ్యాధితో మరణించిన చిన్నారులకు నివాళులు అర్పించారు. తలసేమియా ప్రపంచ దినోత్సవ వేడుకల్లో చిన్నారుల నృత్య ప్రదర్శనలు అలరించాయి. మ్యాజిక్‌షో, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఆటల పోటీల్లో గెలిచిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, వైద్యులు డి.నారాయణమూర్తి, డాక్టర్ సాయి భార్గవ్, డాక్టర్ లక్ష్మీదీప, లలిత, రజిత, పి.పావని, అనురాధ, పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, పి.వంశీకిరీటి, ఎన్. ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఖమ్మం తెలుగుదేశం పార్టీ నగర కమిటీ ఏ పార్టీకి మద్దతు ?

### ఖమ్మం నగర అధ్యక్షులు వడెం విజయ్



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మే 8 ఖమ్మం నగరంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు 60 డివిజన్ లా అధ్యక్షులు కార్యదర్శులకు నగర కమిటీ తరఫున ఒక విన్నపము ఖమ్మం నగర కమిటీ బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని నిర్ణయించలేదు ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనేది త్వరలో నిర్ణయం తీసుకొని అందరికీ తెలియపరచడం జరుగుతుంది అప్పటిదాకా ఏ పార్టీ కార్యక్రమాలు పెట్టిన అందులో మన తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొనవద్దని ఖమ్మం నగర అధ్యక్షుడు వడ్డే%శీ% విజయ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం నగరం లోని ఓటర్లు చాలా చైతన్యవంతులు అందులో మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సరైన నిర్ణయం తీసుకొని సరైన టైంలో ఎవరికి ఓటు వేయాలి అనేది నిర్ణయించుకుంటారని నా అభిప్రాయం ఖమ్మం నగర అధ్యక్షులు వడెం విజయ్.

## బిజెపి అభ్యర్థికి మద్దతుగా టిడిపి భారీ ర్యాలీ





ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

మే 8 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కేతినేని హరీష్ ఆధ్వర్యంలో అభ్యర్థికి మద్దతుగా బిజెపి నాయకులతో కలిసి టీడిపి శ్రేణులు భారీ ర్యాలీగా తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయం నుంచి మొదలుకొని ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా మయూరి సెంటర్ వరకు విజయవంతంగా కొనసాగింది ఈ ర్యాలికి తెలుగుదేశంపార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఖమ్మంను పసుపు మయంగా మార్చి భారీ ర్యాలీ నిర్వహించి తాండ్ర వినోద్ రావు విజయం తథ్యం అనేవిధంగా విజయవంతం చేశారు.

## నేడు మధిరలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్

**హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**వ్యవసాయ నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

మధిర, సూర్య మేజర్ న్యూస్:

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. గడువు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ నేడుమధిర పట్టణంలో సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పాటు అంబేద్కర్ సెంటర్లో నిర్వహించబడి కార్నర్ మీటింగ్ కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ మిత్రపక్షాల నాయకులు విచ్చేస్తున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొనాలని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఒకప్పుడు అడ్డా కూలి నేడు పార్లమెంటుకు పోటీ





## కుండ గుర్తుతో ఖమ్మం జిల్లా లో విస్తృత ప్రచారం

### స్వతంత్ర అభ్యర్థి జోగ్ రామ్ నాయక్

ఖమ్మం,సూర్య మేజర్ న్యూస్

మే 8 ఖమ్మం నగరం ఖమ్మం పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థి తేజావత్ జోగు రామ్ నాయక్ ఖమ్మం పట్టణంలో విస్తృతంగా ఎన్టీఆర్ సర్కిల్, గాంధీ చౌక్ లోని అడ్డా కూలీల దగ్గర, సర్దార్ పటేల్ స్టేడియం ఇల్లందు క్రాస్ రోడ్ ప్రాంతాల్లో లకారం ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జోగ్రామ్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు అడ్డా కూలి ఆ కూలి కూడా దొరకక పస్తులు ఉన్న రోజులు కూడా ఉన్నవి ఆ రోజుతో మొదలుపెట్టిన జీవన ప్రయాణంలో తన తల్లిదండ్రులు కూలి పని చేసుకుంటూ కొడుకుని చదివిచ్చి ఆ కొడుకు కూలి పని చేసుకుంటూ కట్టెలు అమ్ముకొని జీవనం సాగించి తినడానికి తిండి లేని ఆ రోజులు గుర్తు చేసుకుంటూ వంద సంవత్సరాల క్రితం మహిళలు గ్రామీణ ప్రాంతాల్లో కుండలతో నీళ్లు మోసుకుంటూ వారి కష్టాలను గుర్తు చేసుకొని అదే కుండ గుర్తుతో ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేస్తున్నా. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ లో భాగంగా చదువుకొని హైకోర్టు న్యాయవాదిగా ప్రభుత్వ వకీల్ సాబుగా పనిచేసి ఐక్యరాజ్యసమితి మెంబర్ గా, స్వచ్ఛంద సేవా సంస్థలు స్థాపించి విద్యార్థులకు ఉచిత విద్య వసతి ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నా ఈ తరుణంలో ఈ దేశంలో ఈ రాష్ట్రంలో బడుగులకు బలహీన వర్గాలకు రాజకీయంలో అగ్రవర్ణ పెత్తందారుల చేతిలో ఈ ప్రభుత్వాలు పని చేస్తున్నాయి కానీ పేదవాడికి విద్య ఉపాధి అవకాశాలు లేక చదువుకున్న విద్యార్థులు అడ్డా కూలీలుగా మారుతున్నారు ఇకనైనా ప్రభుత్వాలు మేలుకొని నిరుద్యోగులకు ఉపాధి కల్పించి చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి తేజావత్తు జోగ్ రామ్ నాయక్ కుండ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఖమ్మం జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ బస్కి నాయక్, బానోతు సునీల్, భానోత్ సేన, బానోత్ తేజ నాయక్, దాస్య నాయక్ పాల్గొన్నారు.

## నేను పక్కా లోకల్.. మీ బిడ్డను – నామా

**లోకల్ వ్యక్తిగా నన్ను ఆశీర్వదించండి – నామా**

**కెసిఆర్ తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం – నామా**

**నామ ఎన్నికల ప్రచార సభకు విశేష స్పందన**

**70 ఏళ్ల కోరిక తెలంగాణ సాధించిన కేసీఆర్ – వద్దిరాజు**

**అబద్ధ హామీలతో కాంగ్రెస్ పార్టీ అధికారం – సండ్ర**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పార్లమెంటులో తెలంగాణ కోసం పోరాడిన మొదటి వ్యక్తిని తానేనని దేశంలోనే అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ వల్లే అభివృద్ధి చెందిందని ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. బుధవారం సాయంత్రం పెనుబల్లి మండలం వియ్యం బంజర రింగ్ సెంటర్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. భారీ సంఖ్యలో గులాబీ దళం, బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తరలివచ్చి నామా నాగేశ్వరరావు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం నుండి పది సంవత్సరాల్లో అనేక సంక్షేమ పదకాలు అందించి కేంద్రం నుండి అవార్డులు సాధించుకున్నామని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో పొరపాటు జరిగిందని లోకల్ బిడ్డ రైతు బిడ్డ అయిన తనకి అండగా నిలవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసం చేసి అధికారంలో వచ్చిందని మళ్లీ అదే మోసంతో మీ ముందుకు వస్తున్నారని వారితో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఆరు గ్యారెంటీ అమలు చేయకుండా రాహుల్ గాంధీ మోసపూరితమైన మాటలు చెబుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు ఓట్లు అడగడానికి వస్తే రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ లో కేంద్ర ప్రభుత్వం పోరాడి సాధించానని అన్నారు. పార్టీలకు అతీతంగా రైతు బిడ్డ అయిన తనకు ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ప్రజలను అభ్యర్థించారు. మాజీ ఎమ్మెల్యే సండ్రా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ప్రశ్నల వర్షం కురిపించారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పే అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీతో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. గత ఎన్నికల్లో జరిగిన పొరపాటు చేయకుండా కారు గుర్తుపై ఓటు వేసి నామాని అత్యంత మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ ఐదు నెలల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తులం బంగారం ఆశపడి అభివృద్ధి చేసే నాయకుడు కేసీఆర్ ని ఓడించారని కాంగ్రెస్ పార్టీ మాయ మాటలు నమ్మవద్దు అని హితవు పలికారు. కెసిఆర్ వల్లే తెలంగాణకు న్యాయం జరుగుతుందని ఢిల్లీలో ఖమ్మం ప్రజల కోసం పోట్లాడే లోకల్ వ్యక్తి నామా నాగేశ్వరరావుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అలెక్య వినీల్, జడ్పిటిసి చెక్కిలాల మోహన్రావు, చెక్కిలాల లక్ష్మణరావు, కనగాల వెంకటరావు, భూక్య ప్రసాద్, కోటగిరి సుధాకర్ బాబు, కనకాల సురేష్ బాబు, లగడపాటి శ్రీనివాసులు, వసుమర్తి వెంకటేశ్వరరావు, తడికమల తాతారావు, గోదా చెన్నారావు, కోమటి ప్రసాద్, వంగ గిరిజాపతి, మల్లెల శ్రీను, ఎలమర్తి శ్రీనివాసులు, కొప్పుల గోవిందరావు, కొప్పుల రంగారావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు,







## ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు

సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్



పట్టణంలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్లో బుధవారం ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారోత్సవాలకి ముఖ్యఅతిథిగా డి.ఈ రాములు హాజరైనారు. విద్యుత్ శాఖ కార్మికులు వారియొక్క విధి నిర్వణలో భాగంగా వారు చేసే పనిలో అజాగ్రత్తగా ఉండకూడదని, భద్రతతో కూడిన నాణ్యమైన విద్యుత్ ను అందించాలని సూచించారు. ప్రతి కార్మికుడు విధులు నిర్వహించేటపుడు వారి యొక్క కుటుంబం గురించి ఆలోచించాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలన్నారు. వినియోగ దారులు తగు జాగ్రత్తలు తీసుకుంటూ, నాణ్యమైన విద్యుత్ పరికరాలను వాడాలని కోరారు.విద్యుత్ రక్షణ పరికరాలు ఓ అండ్ ఎం సిబ్బందికి పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ బాబు ఏడిఈ, సత్తుపల్లి సబ్ డివిజన్ ఏఈలు శరత్, సుజాత, అనీల్ అనందరావు, రక్షణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అబద్దపు హామీల కాంగ్రెస్ కు ఓటుతో బుద్ది చెప్పండి



## మాజీ ఎం.ఎల్.ఏ సండ్ర

## మరో అవకాశం ఇవ్వండి అండగా ఉంటా

## ఎం.పి నామా

**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి ప్రజల ఉసురు తీసుకుంటుందని, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. బుధవారం మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని 22 వార్డులు, మండలంలోని రామానగరం గౌరిగూడెం, కొత్తూరు, రేజర్ల, సిద్ధారం తదితర గ్రామాలలో భారతీయ రాష్ట్ర సమితి ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేయని హామీలను, కేసిఆర్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రతి ఒక్కరికి తెలిపి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.ప్రశ్నించే గొంతుకగా ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా, అనునిత్యం అందుబాటులో ఉండే వ్యక్తి నామా నాగేశ్వరరావుకు మరో అవకాశం ఇవ్వాలన్నారు. ఖమ్మం జిల్లా స్థానికుడు, సుపరిచితుడు నామా నాగేశ్వరావును ఆశీర్వదించి గెలిపించినట్లయితే ఖమ్మం జిల్లా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.పార్లమెంటులో ప్రజల వాణిని వినిపించే మంచి వ్యక్తి , బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరావు అని, ఆయనను గెలిపించుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాయమాటలతో మరోమారు ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాలని కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రయత్నాలు చేస్తుందని, ప్రజలు వాటిని గమనించి ఓటు అనే ఆయుధంతో తిప్పి కొట్టాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి మేలు జరిగిందని, నాడు అందిన పథకాలు, అభివృద్ధి ఫలాలు నేడు అర్హులైన వారికి కూడా అందటం లేదని విమర్శించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంపిక తాను పాటుపడ్డానని, తాను ప్రజల కోసం పనిచేసాను తప్ప, స్వలాభం కోసం ఏనాడు తన పదవిని అడ్డుపెట్టకోలేదన్నారు. ఈనెల 13న జరిగే ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. రాజ్యసభ సభ్యులు వద్దిరాజు మాట్లాడుతూ స్థానికుడు, నిగర్వి మంచి మనిషి అయిన నామా నాగేశ్వరరావు గెలిపించుకుంటేనే పేదలకు మేలు జరుగుతుందని, బూటకపు మాటలతో గద్దెనెక్కాలని చూస్తున్న కాంగ్రెస్ ను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దొడ్డా హైమావతిశంకర్ రావు, శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, కొత్తూరు ఉమామహేశ్వరరావు,వీరపనేని బాబి, టి.ఆర్.ఎస్ పాషా, యాగంటి శ్రీను,రఫీ,చల్లగుళ్ళ కృష్ణయ్య,దుగ్గిదేవర యుద్దిష్టర్, పర్వతనేని వేణు తదితరులు పాల్గొన్నారు.





# ఆర్ఆర్ఆర్ గెలుపే ధ్యేయంగా ఇంటింటి ప్రచారం





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పెనుబల్లి మండలంలో పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి గెలుపే ద్యేయంగా ఇంటింటి ప్రచారం చేశారు. వియం బంజర్, మాండాలపాడు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలును పంపిణి చేసి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ఆరు గ్యారెంటీ అమలు, అభివృద్ధిని, పరిపాలన విధానాలను వివరిస్తూ హస్తం గుర్తు పై ఓటు వేసి రామ సహాయం రఘురామ్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. మండాలపాడు గ్రామంలో రామ సహాయం రఘురాం రెడ్డి భారీ మెజారిటీతో విజయం సాధించాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంచారు. ఈ కార్యక్రమంలో వి యం బంజరు ఎంపీటీసీ వంగా ఝాన్సీ, మేకతోట్టి కాంతయ్య, చలమాల విట్టల్ రావు, తాళ్లూరి రవి, గోగినేని రమేష్, మిట్టపల్లి కిరణ్ కుమార్, భూక్య రాజబాబు, వంగా నిరంజన్ గౌడ్, వంగా వెంకటేశ్వరరావు, మిద్దె వెంకటేశ్వరరావు, వంగా విజయ కుమారి, ముత్తు సత్యం, బాజీ నాయక్, కృష్ణ కాంత్, భూక్య పుల్లయ్య, తూరపాటి వెంకన్న, బోడపట్ల మద్దయ్య మండాలపాడు గ్రామంలో పోతురాజు కిషోర్, భోగి మోహన్, గాయం రమేష్, పెండ్ర ఆది, మువ్వా నరసింహరావు, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం యంత్రాల సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## రిటర్నింగ్ అధికారి,జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్

**ఖమ్మం, (సూర్య బ్యూరో):**

కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో లోక్ సభ ఎన్నికల పోలింగ్ కోసం రిజర్వ్ ఇవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఖమ్మం పార్లమెంటు రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, సాధారణ పరిశీలకుల తో కలిసి, నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ రిజర్వ్ ఇవిఎం యంత్రాల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు కేటాయించిన ఇవీఎం యంత్రాలలో 19 కంట్రోల్ యూనిట్లు మరమ్మత్తులకు గురి కావడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన రిజర్వ్ కంట్రోల్ యూనిట్ల నుండి 32 కంట్రోల్ యూనిట్లను కేటాయించగా, వాటిని సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ చేపట్టి, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ కు రిజర్వ్ గా కేటాయించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సరిపూడి గోపి సందేశ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి చెరుకుపల్లి నాగేశ్వరరావు, ఐఎన్సి పార్టీ ప్రతినిధి నల్లమల సత్యం బాబు, బీజేపీ పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఏ. విద్యాసాగర్, కలెక్టరేట్ ఎన్నికల తహశీల్దార్ రాంబాబు, ఈడిఎం దుర్గాప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షానికి తడిసి ముద్దయిన ధాన్యం

## బ్రాహ్మల్లకుంటలో కురిసిన భారీ వర్షం

## బ్రహ్మంల్ల కుంట రైతుల తీవ్ర ఆవేదన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

అకాల వర్షానికి కల్లాల్లో అరబోసిన ధాన్యం పూర్తిగా తడిసిపోవడంతో బ్రహ్మల్లాకుంట రైతులు లబో దిబోమంటున్నారు. పెనుబల్లి మండలం బ్రాహ్మలకుంట గ్రామంలో మంగళవారం భారీ వర్షం కురిసింది. ఐకెపి కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు ఆలస్యంవడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఆరపోసిన ధాన్యం అకాల వర్షానికి తడిసి ముద్దయింది. ఆకస్మాత్తుగా కురిసిన వర్షానికి కళ్ళల్లో ఆరబోసిన ధాన్యం తడిసిపోకుండా పట్టాలు కప్పి కాపాడుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా ధాన్యం పూర్తిగా తడిసిపోయిందని రైతులు వాపోయారు. బ్రాహ్మల్ల కుంట గ్రామానికి చెందిన బానోతు శ్రీను, భానోతు బాలాజీ, భానోతు కృష్ణ, భానోతు చార్వాంజీ, భానోత్ బాలు, భానోతు రాము, భానోతు భద్రు, భానోతు నాగ, భానోతు ధాన్య, భానోతు రిక్యా, భానోతు



సందా, భూనోతు బాలకృష్ణ, భానోతు గోపి, భానోతు మురళి, భానోతు చందు, భానోతు నాగేశ్వరావు, భానోతు రవి, భానోతు సురేష్, మాలోతు ప్రసాదు,మాలోతు వీరన్న, మాలోతు నంద, మాలోతు పుల్సింగ్, మాలోతు జ్యోతి, మాలోతు కృష్ణ, మాలోతు వీర్యా, మాలోతు శివాజీ, ధర్మాసొత్తు లక్ష్మా, బోడ రాములు అనే రైతులకు చెందిన సుమారు 40 ఎకరాల్లో పండిన వరి ధాన్యం కాంటాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో మంగళవారం కురిసిన భారీ వర్షానికి సుమారు 3 వేల టిక్కీల ధాన్యం తడిసిపోయిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సత్వరమే ధాన్యాన్ని కాంటాలు వేసి కొనుగోలు చేసి భాధిత రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.





# ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్



మే 8 ఖమ్మం నగరం ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ రెడ్ క్రిసెంట్ మూవ్ మెంట్ ఫౌండర్ "జీన్ హెన్రి డ్యూనంట్" పేరున జన్మదినోత్సవ సందర్భంగా అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ నిర్వహించే బ్లడ్ డొనేషన్ క్యాంపు ఇండియన్ రెడ్ క్రాస్ అనుబంధ సంస్థ ఖమ్మం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారిచే జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆఫీసు నందు దిగ్విజయంగా జరిగింది ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ బ్లడ్ క్యాంప్ విజయవంతంగా జరిగింది. ముందుగా "జీన్ హెన్రి డ్యూనంట్" చిత్రపటం కు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ వెలిగేటి విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ బ్లడ్ డొనేషన్ కు 56 మంది యువతీ యువకులు పాల్గొని బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ బ్లడ్ ప్యాకెట్స్ ను గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంకుకు తరలించనైనది ఈ సందర్భంగా అధ్యక్షులు డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ మాట్లాడుతూ ఈ బ్లడ్ డొనేషన్ పట్ల యువతి యువకులకు అవగాహన కల్పించాలని అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగులకు బ్లడ్ డొనేట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాదినేని జనార్దన్ రావు, ప్రధాన కార్యదర్శి ఎస్. సూర్యప్రకాశరావు, కోశాధికారి గోవర్ధన్ రావు, ఖమ్మం జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఈసీ మెంబర్స్ కేదాసు నరసయ్య, మూలగుండ్ల శ్రీహరి, జల్లా వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు, అనాసి రాధాకృష్ణ, సాధినేని వెంకటేశ్వరరావు, తాత రాఘవయ్య, జె. ఉపేందర్ రెడ్డి టి.ఎస్. రాజు, గట్టు మోహన్ రావు జి. ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి గెలుపు తథ్యం

## -బిఆర్ అంబేద్కర్ ప్రజా సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి లింగాల రవికుమార్

సూర్య మేజర్ న్యూస్



ఖమ్మం పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డి భారీ మెజారిటీతో గెలవబోతున్నారని బిఆర్ అంబేద్కర్ ప్రజాసంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లింగాల రవికుమార్ అన్నారు ఖమ్మం పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ నుండి తప్పుకుని కాంగ్రెస్ పార్టీలో చేరిన లింగాల రవికుమార్ కాంగ్రెస్ పార్టీ విజయానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు సామాజిక ఉద్యమ నేతగా 25 ఏళ్ల సుదీర్ఘ అనుభవం కలిగిన లింగాల రవికుమార్ కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయం కోసం ప్రధానంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు పేద వర్గాలు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసేలా ప్రజలకు వివరిస్తున్నారు అంబేద్కర్ వాదులు సామాజిక పలు సంఘాల నేతలను సమన్వయం చేస్తూ చాప కింద నీరులా గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు దేశంలో అన్ని కులాలు మతాలు సమానంగా గౌరవించబడాలంటే కుల మతాలకతీతంగా పాలన జరగాలంటే కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాల్సిన అవసరాన్ని తెలియజేస్తున్నారు దేశంలో బిజెపి పాలనలో దళితుల గిరిజనులపై క్రిస్టియన్ల పై మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయని మతం పేరుతో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొడుతూ లౌకికవాదాన్ని దెబ్బతీస్తున్నారని భారత రాజ్యాంగం ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అప్పుడే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని లింగాల రవికుమార్ తెలియజేశారు నాడు దేశంలో కాంగ్రెస్ పార్టీ అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నెలకొల్పి విద్యా వైద్యం ఉద్యోగం ఉపాధి కల్పిస్తే నేడు బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు వ్యక్తులకు అమ్ముతూ ప్రజా సంపదను దోచుపెడుతుందని లింగాల రవికుమార్ అన్నారు భారత్ జూడో యాత్ర పేరుతో రాహుల్ గాంధీ వేలాది కిలోమీటర్లు దేశమంతా పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారని రాహుల్ గాంధీ జోడోయాత్రా న్యాయ యాత్ర కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువస్తుందని లింగాల రవికుమార్ తెలిపారు. ??దేశంలో సోనియా రాహుల్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవడం ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిని సాధిస్తుందని అనేక ప్రాజెక్టులో పరిశ్రమలు వచ్చే అవకాశం ఉన్నదని లింగాల రవికుమార్ అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు రాజ్యసభ సభ్యులు రేణుకా చౌదరి సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మరియు సిపిఐ సిపిఎం నాయకుల సహకారంతో భారీ మెజారిటీతో రామసహాయం రఘురాం రెడ్డి గెలవబోతున్నారని లింగాల రవికుమార్ తెలిపారు.

# ఖమ్మం లో 'కమలం' గెలుపుకై విస్తృత ప్రచారం

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):



భాజపా ఖమ్మం ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు విజయాన్ని కోరుతూ మండలంలోని భాజపా శ్రేణులు బుధవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఓటర్లను కలిసి బిజెపి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదరావుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో నడవడానికి తాండ్ర వినోద్ రావుకు ఓటు వేసి పార్లమెంటుకు పంపించాలని కోరారు. బిజెపి పాలన లో దేశం సుభిక్షంగా ఉందని, ప్రజలు మూడోసారి నరేంద్ర మోడీని ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమం అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని బిజెపికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, సీనియర్ నాయకులు జిడుగు వెంకటేశ్వర్లు, మందపల్లి పాపారావు, జంపాల రవి, దొంతు రాధాకృష్ణ, కాలసాని పరుశురాం, మరీదు రామారావు, సత్యాల ప్రసాద్ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విస్తృతంగా ఇంటింటికి బిజెపి ఎన్నికల ప్రచారం

ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్





మే 8 ఖమ్మం నగరం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ 52 డివిజన్ లో కొప్పుల లక్ష్మీనరసింహారావు టూ టౌన్ ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించడం జరిగి ంది. కార్యక్రమంలో దేవకి వాసుదే వరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సుధాకర్, సీనియర్ నాయ కులు దాసరి మధుసూదన్, బూత్ అధ్యక్షులు మహిళా కార్యకర్తలు పాల్గొని ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వృద్దులకు,వికలాంగులకు, ఇంటి వద్దే పోలింగ్...

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్..

ఈనెల 13న జరగబోయే లోక్ సభ ఎన్నికల సందర్భంగా వయోజనులు మరియు వృద్దులను ఇంటి నుంచి పోలింగ్ స్టేషన్ కి మరియు పోలింగ్ స్టేషన్ నుంచి ఇంటికి రవాణా చేయుటకు కూసుమంచి మండలానికి మొత్తం 58 ఆటోలు ఎన్నికల సంఘం తరపున కేటాయించబడినవి. కూసుమంచి మండలంలో సాక్ష్యం ద్వారా 1580 మంది ఈ సౌకర్యం కోసం దరఖాస్తు చేసుకున్నారని కూసుమంచి మండలం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఇందులో 1079 మంది వికలాంగులు కాగా 501 మంది వయోజనులు ఉన్నారు. ఈ 1580 మందికి ఎన్నికల రోజున ఓటు వేయడానికి ఇంటి నుంచి పోలింగ్ కేంద్రం వరకు 58 ఆటోలలో ఉచిత రవాణా సౌకర్యం కల్పించబడునని ఎంపీడీవో తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ తోనే సాధ్యం

## -పొంగులేటి మాధురి రెడ్డి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):





ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం కాంగ్రెస్ తోనే సాధ్యమని రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సతీమణి మాధురి రెడ్డి ప్రజలనుద్దేశించి మాట్లాడారు. మండల పరిధిలో బోనకల్, ముష్టికుంట్ల గ్రామాలలో బుధవారం పొంగులేటి మాధురిరెడ్డి ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్ లు నిర్వహించారు. ఆమె వెంట బానోతు విజయభాయి,డా. కోట రాంబాబు ఉన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ విజయంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలైన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలను ఇప్పటికే అమలు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇచ్చిన హామీలను అమలు చేస్తామన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లను ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. బిజె బీఆర్ఎస్ బిజెపికి బీ పార్టీగా వ్యవహరిస్తుందని, బీఆర్ఎస్ లను ప్రజలు నమ్మడం లేదన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో మాదిరిగానే బీఆర్ఎస్ కి ప్రజలు మరోసారి బుద్ధి చెప్పనున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు , వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, సిపిఎం నాయకులు తెల్లాకుల శ్రీనివాసరావు, డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ భూక్య సైదా నాయక్, బండి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీను, అంతోటి వెంకటేశ్వర్లు, యార్లగడ్డ కృష్ణయ్య తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మా మాదిగలం హస్తం వైపే

**-ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోడ్డు బోందయ్య.**

**- మాదిగలు కాంగ్రెస్ వైపే ఉన్నారు.**

**- తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టండి.**

**- మాదిగలు ఓట్ల కోసమే బీజేపీ వర్గీకరణకు మద్దతు....**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**



తెలంగాణలోని మాదిగలు అందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అని ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బోందయ్య. బుధవారం కూసుమంచి మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ సెల్ నియోజకవర్గ స్థాయి మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం కోర్టు పరిధిలో ఉంది . ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని పలు సందర్భంలో స్పష్టం చేసిన విషయం గుర్తు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన దళిత డిక్లరేషన్ లో కూడా వర్గీకరణ అంశం ఉందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మంద కృష్ణమాదిగ నిర్ణయాన్ని గౌరవిస్తామని కానీ మాదిగ జాతి మొత్తం బీజేపీ వైపే ఉందని మంద కృష్ణమాదిగ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ లో పూర్తి మెజారిటీ ఉండి కూడా ఎస్సీ వర్గీకరణ విషయంలో కాలయాపన చేస్తూ మాదిగలను మభ్యపెడుతుందని అన్నారు. నిజంగా ఎస్సీ వర్గీకరణపై బీజేపీకి చిత్త శుద్ధి ఉంటే ఆర్టికల్ 370 రద్దు చేసినట్లు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పూర్తి మెజారిటీ ఉండి గతంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కలిపిస్తామని హామీ ఇచ్చిన బీజేపీ పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉండి కూడా ఎస్సీ వర్గీకరణ చేయకుండా మాదిగలను మోసం చేసింది అన్నారు. ఇప్పుడు కొత్తగా ఎస్సీ వర్గీకరణ అంశం ఓట్ల కోసమే ముందుకు తెచ్చింది అని దుయ్యబట్టారు. ఒక్క కాంగ్రెస్ పార్టీలో మాత్రమే దళితులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. తరతరాల నుండి కాంగ్రెస్ పార్టీ వైపే దళితులు ఉన్నారు. దళితుల్లో రాజకీయంగా ఎదిగిన నాయకులు ఒక్క కాంగ్రెస్ పార్టీలో మాత్రమే కనపడతారు.. ఇతర పార్టీల్లో కనీసం దళిత నాయకత్వమే కనపడదని తెలిపారు. మే 13 పార్లమెంట్ ఎన్నికలో కూడా తెలంగాణ మాదిగ సమాజం మొత్తం కాంగ్రెస్ వైపే ఉంటుందని . అలాగే ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురాం రెడ్డి వెనకే పాలేరు నియోజకవర్గ మాదిగ ప్రజానీకం నిలుస్తుందని . ఈ ఎన్నికలో పాలేరు నియోజకవర్గం నుండి అత్యధిక ఓట్ల మెజారిటీని ఇచ్చి ఎంపీగా రఘురాం రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం , జిల్లా ఎస్సీ నాయకులు ఎంపీటీసీ మదాసు ఉపేందర్ రావు ,మాజీ ఎంపీపీ యడవల్లి ముత్తయ్య , జిల్లా ఎస్సీ సెల్ నాయకుడు చాట్ల సత్యనారాయణ ,కనకం మైసయ్య , కొమ్ము ప్రసాద్ , కొండ మహిపాల్ ,జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ ,కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాస్ రావు , నేలకొండపల్లి ఎస్సీ సెల్ అధ్యక్షుడు జిల్లపల్లి నాగేశ్వర్రావు , నెలకొంపల్లి మాజీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పొట్టపెంజర రవి, తురకగూడెం ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు కొమ్ము ప్రభాకర్ రావు , చౌటుపల్లి గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నందిపాటి ఉపేందర్ ,చేగొమ్మ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కిన్నెర ఉప్పలయ్య వివిధ గ్రామ దళిత నాయకులు పాల్గొన్నారు.

# నాయకులకు నో ఎంట్రీ

**- కాంగ్రెస్ కండువా కప్పుకుంటున్న పలు పార్టీల కార్యకర్తలు**

**- స్వాగతిస్తున్న ఎం.ఎల్.ఏ దంపతులు**

**- అనుచరుల మాటకు విలువిస్తున్నారంటూ ఎం.ఎల్.ఏ దంపతులకు అభినందనలు**





**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**

అధికార కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతుంది. ఈ వలసలలో కూడా ఓ ప్రత్యేకత ఉందండోయ్. అదేంటంటే గతంలో ఓ వెలుగు వెలిగిన, అంతా తామై చక్రం తిప్పిన నాయకులకు పార్టీలోకి నో ఎంట్రీ బోర్డు పెడుతున్నారు ఎంఎల్ఏ దంపతులు.వారి అనుచరులు, నాయకుల మాటలను పెడచెవిన పెట్టకుండా ,వారి గెలుపు కోసం శ్రమించిన వారి మాటలను గౌరవిస్తూ, వారి సూచనలను తప్పకుండా పాటిస్తూ కిందిస్థాయి కార్యకర్తలను మాత్రమే పార్టీలోకి చేర్చుకుని, పార్టీ బలాన్ని, అనుచరుల విలువను పెంచుతున్నారు. ఇక పార్టీలో చేరే వారు సైతంఅభివృద్ధి చేసే ఎం.ఎల్. ఏ కు అండగా ఉంటామని మాటిస్తున్నారు. బుధవారం పట్టణంలోని రాజీవ్ నగర్ లో సుమారు 60 కుటుంబాలు స్థానిక నాయకుడు షరీఫ్, అల్లాడి రాంబాబుల ఆధ్వర్యంలో మూడు రంగుల జెండా కప్పుకున్నారు. పార్టీలోకి వచ్చిన వారికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ కండువా కప్పి స్వాగతించారు.అదేవిధంగా మండల పరిధిలోని కిష్టారం గ్రామం అంబేద్కర్ నగర్ కాలనీలోని 52 కుటుంబాలు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రశాంతంగా జీవిస్తున్న తమ బ్రతుకులపై సింగరేణి కాలుష్య కుంపటి పెట్టిందని, సింగరేణి ప్రభావిత కాలుష్యం నుండి కిష్టారం అంబేద్కర్ నగర్ కాలనీకి విముక్తి కలిగించేందుకు ఎం.ఎల్. ఏ మట్టా రాగమయి దంపతులు చేస్తున్న కృషికి తోడుగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. ఈనెల పదమూడు న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి అఖండ విజయం చేకూరేలా తమ ఓట్లు వేయటమే కాకుండా మరో వందంమదికి చెప్పి ఓట్లు వేప్పిస్తామన్నారు.

# బహుజన బిడ్డను ఆశీర్వదించండి... కత్తెర గుర్తుపై ఓటెయ్యండి




**ఖమ్మం: సూర్య మేజర్ న్యూస్...**

ఖానాపురం హవేలీ పి ఆర్ దేవి అధ్యక్షతన ఆంతోని సురేష్ విజయాన్ని కాంక్షిస్తూ పూలే అంబేడ్కర్ అధ్యయన వేదిక ఆఫీసులో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.పర్వతాలు మాట్లాడుతూ ఈ దేశంలో ఉన్న పార్టీలన్నీ మతోన్మాద, కుల ఉన్మాద పార్టీలే అని అన్నారు. 65 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో దళిత బహుజన జాతులకు ఒరిగేదేముందని. కుల గణన చెయ్యకపో వటమేనక కాంగ్రెస్, బిజెపి కుట్ర దాగి ఉందని అణగారిన కులాలకు ఆర్థిక రాజకీయ హొదా తగ్గుతుంది అని. వారినిమభ్యపెడుతు వారి ఓట్లతో గద్దెనెక్కుతూ ఎనలేని సంపదను పోగు చేసుకుని 80% ఉన్న ప్రజలకు పేదరికాన్ని మిగిల్చారు... అందుకే ఈ అగ్రవర్ణ పార్టీలు బహుజన జాతులకు చేసింది ఏమి లేదని అన్నారు. అందుకే దళిత బహుజన రాజ్యం కోసం బహుజన మేధావర్గం ఆలోచన చేయాలని బహుజన రాజ్యం రావాలంటే బహుజన అభ్యర్థులను గెలిపించుకొని పార్లమెంటుకు పంపడం వల్లనే మన సమస్యలు పరిష్కారమైతాయని అని అన్నారు..పార్లమెంట్ అభ్యర్థి ఆందోళన సురేష్ మాట్లాడుతూ ఎస్సీ లోని ఉపకులమైన డక్కలి కులానికి చెందినవాడినని నాకు ప్రజలు పడే బాధలు కష్టాలు కన్నీళ్లు తెలుసుకొని నన్ను పార్లమెంటుకు పంపితే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీల బతుకులు మార్పు కొరకు గల విప్పుతానన్నాని అన్నారు..బహుజన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి పోడకండి రాంబాబు మాట్లాడుతూ కారం చెడులో దళితుల్ని చంపిన కమ్మ కులపు నెత్తురు చుండూరులో దళితుల్ని చంపిన రెడ్ల నెత్తురు సంబంధించిన అభ్యర్థులే ఖమ్మం గడ్డమీద పోటీ పడుతున్నారు మన అయ్యలను అన్నలను చంపిన ఈ దుర్మార్గపు కులాల అభ్యర్థులను రాజకీయ సమాధి కట్టెందుకు దళిత బహుజనులు ఆలోచన చేయాలి.. టిఆర్ఎస్ కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే వారి ఆస్తులు వారి కులాన్ని కాపాడుకుంటారు.. బహుజన బిడ్డ ఆంథోనీ సురేష్ కి ఓటేస్తే బహుజన గొంతుకై నిలుస్తాడు ... 100 ఏళ్లుగా కమ్మలు, రెడ్లు చేసిన ఆర్థిక దోపిడీ పేద ప్రజలకు జాతీయం చేసేందుకు బహుజనులు ఐక్యమై బహుజన రాజ్యం సాధించుకుందాంము అన్నారు. మాల హక్కుల పోరాట సమితి మాల గుతుపదెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ధార వెంకయ్య మాట్లాడుతూ మాల జాతి ప్రజలందరూ ఆంటోనీ సురేష్ కి మొదటి ఇవ్వాలని కోరారు.. డక్కలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రామారావు మాట్లాడుతూ మా కులాన్ని గుర్తించిన బహుజన కమ్యూనిస్టు పార్టీకి అభినందనలు తెలియజేస్తూ కత్తెర గుర్తుపై అన్ని బహుజన కులాలు వారు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో మారేలు దానెలు, మధు, సత్యవతి, తోటపల్లి శ్రీను తదిరులు పాల్గొన్నారు...

# నామ గెలుపుకోసం ఇంటిటా ప్రచారం..

**కొణిజర్ల,సూర్య(మేజర్ న్యూస్)..**



ఖమ్మం పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నామ. నాగేశ్వరావు గెలుపుకోసం మండల వ్యాప్తంగా ప్రచారం జోరందుకుంది. చిన్నగోపతి, అమ్మపాలెం, తనికెళ్ల, తీగలబంజం ,గోపవరం,పెద్దగోపతి,చిన్నమునగాల గ్రామలతో పాటు పలు గ్రామాలలో కార్యకర్తలతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించి గడిచిన ఐదునేలల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, మోసపూరిత వాగ్దానాలపై ప్రచారం చేస్తూ కారుగుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తేనే రాస్తాం అభివృద్ధి జరిగిద్దన్నారు. బుధవారం నిర్వహించిన ప్రచారంలో నాయకులు పోట్లపల్లి.జీడియ్య ,బూర.ప్రసాద్,కోవిన్ని.గోపాల్ రావు,కటుకూరి.కిషోర్, కిలారు. మాధవరావు,ఖాదర్ బాబు,శ్రీను,చెల్లా.మోహన్ రావు,చిన్నపుల్లయ్య, అద్దంకి. చిరంజీవి,మీటు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు గ్రామంలో నామా విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటా ముమ్మర ప్రచారం



కల్లూరు సూర్య మేజర్ న్యూస్ (8)

మండల పరిధి చెన్నూరు గ్రామంలో గురువారం ఖమ్మం పార్లమెంట్ బి ఆర్ ఎస్ అభ్యర్థి, ప్రస్తుత పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ గ్రామంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేశారు. అందులో భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఎన్నికల గుర్తు కారు, కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో నామాను గెలిపించి మరలా నామాను పార్లమెంటు కు పంపించి మన ప్రతీ సమస్యలపై మాట్లాడి అట్టి సమస్యలకు జవాబు వచ్చే విధంగా, జవాబు దారిలా ఉండేలా నామాను ప్రతీ ఒక్కరూ మన అవసరాల గురించి ఉపయోగింకోవాలని, అందులో భాగంగా, పార్లమెంటు లో ప్రతీ సమస్య పై మాట్లాడే దమ్ముండ నాయకుడు కేవలం నామా నాగేశ్వరరావు ఏ నని వారు అన్నారు. ఇది ఇలా ఉండగా, వారు గ్రామంలో ఓటర్ల సమక్షంలో మాట్లాడుతూ, కేవలం కేవలం అభివృద్ధి కే సీ ఆర్ తోనే పోయిందని మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 4 నెలలు అవుతున్నా కూడా,కనీసం గత శాసన సభ ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు సంగతి ఏమాయే అంటూ, పెన్షన్ నెలకు 4 వేల రూపాయలు ఏటు పాయే రైతు 2 లక్షల ఋణ మాఫీ సంగతి,ఏమాయే అంటూ, ఇంకో సారి కాంగ్రెస్ పార్టీ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మొద్దని, మీకు న్యాయం జరగాలంటే కేవలం ఖమ్మం పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు ఎన్నికల గుర్తు కారు, ఆ కారు గుర్తుపై ప్రతీ ఒక్కరూ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి మరలా నామాను పార్లమెంట్ కు పంపుతారని బి ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కార్యకర్తలు, కోరారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, చెన్నూరు సొసైటీ అధ్యక్షులు, పాలెపు రామారావు, స్థానిక యం పీ టీ సీ సభ్యులు జినుగు శ్రీనివాస్, రామారావు అనుచరులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 23వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన పువ్వాడ







ఖమ్మం, (సూర్య బ్యూరో)

బి.ఆర్.ఎస్ పార్లమెంట్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఖమ్మం నగరం 23వ డివిజన్ ముస్తఫా నగర్ నందు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి కరపత్రం ఇస్తూ.. బ్యాలెట్ నమూనా ను చూపుతూ కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మోసపూరితమైన హామీలు అమలు చేయకపోవడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారని పువ్వాడ అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను మేడలు వంచి అమలు చేయాలంటే కారు గుర్తుపై ఓటు వేయాలని కోరారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మక్బూల్, కర్నాటి కృష్ణ, ఇలియాస్, సలీం, జామల్, లాలా, ఝాన్సీ, శ్రీను, తహేర, కరిముల్లా, మునాఫ్, అజ్జు, శ్రావణి, విమల తదితరులు ఉన్నారు.

## మాదిగలకు అండగా ఉన్న బిజెపి కే మా మద్దతు

### -సునీల్ మాదిగ
### -10న మందకృష్ణ మాదిగ పర్యటన విజయవంతం చేయండి
### -ఖమ్మంలో తాండ్ర వినోద్ రావు ని గెలిపించాలని ఎమ్మార్పీఎస్ విజ్ఞప్తి




ఖమ్మం (సూర్య బ్యూరో)

బి.జే.పి కే మాదిగల మద్దతు ఉంటుందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాదిగ పేర్కొన్నారు.బుధవారం బి.జే.పి క్యాంపు కార్యాలయం లోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికే మాదిగల సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎస్సీ వర్గీకరణ అండగా ఉంటే రాజకీయ ప్రాతినిధ్యం కల్పించిన బిజెపి మాత్రమే మాదిగ మాదిగ ఉప కులాలు ఓటేసి గెలిపించాలని కోరడం జరిగింది ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు స్థానం శూన్యమని మాదిగల ప్రతినిధి అని చెప్పుకోవడానికి ఒక్కరు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమని ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వాళ్ళ కుటుంబీకుల కోసం ఉన్న ఆరాటం అత్యధిక జనాభా కలిగిన మాదిగల పట్ల చిత్తశుద్ధి లేకపోవడం చాలా దారుణమని,కాంగ్రెస్ నమ్ముకుని తిరుగుతున్న నాయకులకు ప్రజాప్రతినిధులకు మీరిచ్చే భరోసా ఏమిటో చెప్పాలని లేకుంటే మాదిగ నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించడం జరిగింది.పార్లమెంటు ఎన్నికల్లో మూడు ఎస్సీ ఎంపీ స్థానాల్లో ఒక అసెంబ్లీ స్థానం ఎన్నికల జరుగుతుండగా ఒక్కరికి కూడా మాదిగలకు అవ కాశం ఇవ్వకుండా మాది గల అస్తిత్వాన్ని దెబ్బతీ స్తున్న కాంగ్రెస్ ఓడిం చడమే మాదిగల పంతం అని వర్గీకరణకు అండగా ఉన్న బిజెపిని గెలిపించడమే మాదిగల లక్ష్యం అని మాట్లాడటం జరిగింది. కొంతమంది బానిసలు పనికట్టుకుని కృష్ణమాదిగ ను విమర్శిస్తున్నారని పద్ధతి మార్చుకుంటే మం చిదని లేకుంటే తీవ్ర పరి ణామాలు తప్పవని హెచ్చ రించడం జరిగింది .జాతి కోసం 30 సంవత్సరాలు ఎటువంటి రాజకీయ పదవులు ఆశించకుండా జాతి కోసం పరితపిస్తున్న ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగరనని నరేంద్ర మోడీ వలన సామాజిక న్యాయం జరుగుతుందని మాదిగ ఆకాంక్షను ఏబిసిడి వర్గీకరణ మోడీ తో సాధ్యమని మేము దాన్ని విశ్వసిస్తున్నామని అందుకే సంపూర్ణ మద్దతు బిజెపికి ఇస్తున్నామని తెలియజేయడం జరిగింది కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు మాదిగల వ్యతిరేక పార్టీలుగా ప్రతి మాదిగ భావించాల్సిన అవసరం ఉందని తెలియజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి మాచర్ల క్రాంతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఇసునేపల్లి అశోక్ మాదిగ ఎం ఎస్ పి సీనియర్ నాయకులు గాజుల నరసింహారావు మాదిగ మధిర నియోజకవర్గ ఇన్చార్జి హనుమంతరావు మాదిగ సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ దారెల్లి వెంకటేశ్వర్లు మాదిగ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ చిత్రాల నాగభూషణం మాదిగ వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ గురునాథం మాదిగ ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఖమ్మం జిల్లా మండల అధ్యక్షులు ఎమ్మెస్పీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

### -పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు

ఖమ్మం, (సూర్య బ్యూరో):



కాంగ్రెస్ లో చేరికల పరంపర కొనసాగుతోంది. బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో వైరా నియోజకవర్గ సింగరేణి మండలం గాదేపాడు నుండి బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గా ప్రసాద్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పార్టీలోకి ఆకర్షితులు అవుతున్నారని ఒక్క కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని భావించి భారీగా పార్టీలో చేరుతున్నారని అన్నారు. అందరం కలసి కట్టుగా పని చేసి ఖమ్మం లోక్ సభ స్థానాన్ని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బి. ఆర్.యస్. పార్టీ సర్పంచ్ : కేతు స్వప్నసూర్యకుమార్, ఉప సర్పంచ్ జబ్బ కోటమ్మ తో పాటు మిగతా వార్డు మెంబర్లు మరియు గ్రామస్తులు. మద్దెబోయిన సత్యనారాయణ, సోమనబోయిన రాంబాబు,పండగ చిన్న వెంకన,నన్నెబోయిన వెంకటేశ్వర్లు,సోమనబోయిన రమేష్,పండగ అంజయ్య,మేకల చిన్న నారాయణ, మేడిద వెంకటేశ్వర్లు,పిండి వెంకన్న,నన్నెబోయిన సమ్మయ్య,నన్నెబోయిన రమేష్,షేక్. ఫిరోజ్,నన్నెబోయిన సురేష్,నన్నెబోయిన శేఖర్,మేకల గోవిందు,పెద్దబోయిన రాములు,దోడ్డ ఉపేందర్,మేకల రామారావు, మేకల వెంకన్న,మేకల సురేష్,మేకల ఉపేందర్,మేకల భిక్షం,భూక్యా బావుసింగ్,భూక్యా సోమ్లా,గంగుల నర్సయ్య,గంగుల సురేష్,జక్కుల సురేష్,గంగుల సతీష్,గంగుల సందీప్,గంగుల రమేష్,గుగులోతు శివశంకర్,నన్నెబోయిన లింగయ్య,నన్నెబోయిన శ్రీను,నన్నెబోయిన అంజయ్య,నన్నెబోయిన రాములు,నన్నెబోయిన వెంకటేశ్వర్లు,నన్నెబోయిన కోటి,నన్నెబోయిన ఉపేందర్,భూక్యా సోమ్లా,షేక్.పెంటు సాహెబ్,షేక్. సలీం సాహెబ్,కుంజ భద్రయ్య,కుంజ లక్ష్మయ్య,మద్దెబోయిన తిరుపయ్య, పండగ రామన్న,రాయల మధవరావు,మేకల జంపయ్య, భూక్యా రాంబాబు,షేక్. సైదులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఈ రాష్ట్ర కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు శ్రీ దాసరి దానియల్ గారు, జిల్లా మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీ యస్.డి. హుస్సేన్, భూక్యా కళియా, దాసోజు రాజేంద్రప్రసాద్, యం.డి. అన్వర్ పాషా, ఎన్. భూషయ్య, మత్స్యశాఖ అధ్యక్షులు కేళోతు పంతులు నాయకులు పాల్గొన్నారు.

సూర్య

గురువారం 09 మే 2024

## సతీష్‌ను పరామర్శించిన పువ్వాడ..



**ఖమ్మం, (సూర్య బ్యూరో):** ఖమ్మం కార్పొరేషన్ 40వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ భర్త దాదే సతీష్ ఇటీవలే అనారోగ్యంతో హాస్పిటల్ లో చికిత్స అనంతరం కోలుకుని ఇంటికి చేరుకున్న సతీష్ ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్  కలిసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర జ్వరం, ప్లేట్లెట్స్ తగ్గడం వల్ల ఆరోగ్య పరిస్థితి విషమంగా మారిందని, సకాలంలో వైద్య చికిత్స అందించడంతో ఆరోగ్యం కుదుటపడిందని భార్య అమృతమ్మ వివరించారు.ఆరోగ్యంపై తగు జాగ్రత్త వహించాలని, వైద్యుల సూచనల మేరకు మెడిసిన్ వాడాలని సూచించారు. వైద్య పరంగా ఇలాంటి అవసరం వచ్చిన తక్షణమే తనకు తెలియచేయాలని భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో కార్పొరేటర్ లు కర్నాటి కృష్ణ, మక్బూల్, డివిజన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ఆర్ ఆర్ ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**-నేడు మధిరలో పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కార్నర్ మీటింగ్**

**- హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ నీటిపారుదల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. గడువు సమీపిస్తుండటంతో ప్రధాన పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయాన్ని ఆకాంక్షిస్తూ నేడుమధిర పట్టణంలో సాయంత్రం 6 గంటలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీతో పాటు అంబేద్కర్ సెంటర్లో నిర్వహించబడి కార్నర్ మీటింగ్ కి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, నీటిపారుదల శాఖ మంత్రి  తుమ్మల నాగేశ్వరరావు మరియు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ మిత్రపక్షాల నాయకులు విచ్చేస్తున్నారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అత్యంత సంఖ్యలో పాల్గొనాలని మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజ్ఞప్తి చేస్తున్నారు.

## 57వ డివిజన్‌లో నమూనా బ్యాలెట్ ఈవిఎంలతో బిజెపీ ప్రచారం



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం మే 8 ఖమ్మం నగరం బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం 57వ డివిజన్ లో డివిజన్ ఇంచార్జి రుద్రగాని మాధవ్ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ నిర్వ హించిన విస్తృత ప్రచారంలో శ్రీ రక్ష ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు కర పత్రాలు పంచుతూ స్టికర్లను అంటిస్తూ నమునా బ్యాలెట్ ఈవీఎం మిషన్లతో పార్టి గుర్తుపై ఓ టర్లకు చైతన్య పరిచారు. ప్రధాని మోడీ సంక్షేమ పథకాలను వివరించారు ఇంటింటికి తిరుగుతూ ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోతుకూరి నారాయణ, యుగేందర్ నాయుడు, జ్వాలా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

**-దేశాభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ, -విపక్షాలకు ఓటు అడుగే హక్కు లేదు**

**-కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మరోసారి మోడీ ప్రధాని కావడం  ఖాయమని దేశ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ  ప్రజా సంక్షేమం బిజెపి తో నే సాధ్యమని విపక్షాలకు ఓటు హక్కు లేదని  కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు బుధవారం మండల పరిధిలోని పాతర్లపాడు  గ్రామం లో రాత్రి జరిగిన కార్నర్ మీటింగ్ సభలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పేదలు రైతులు కార్మికుల సంక్షేమం  అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు  గ్రామం రాష్ట్రం దేశం అభివృద్ధి చెందాలంటే పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు  ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు  బిజెపి సాధించిన విప్లవమాత్మక విజయాలు సంక్షేమ పథకాలే బిజెపిని గెలిపిస్తాయని ప్రజలందరూ బిజెపి పైన మోదీ పైన పూర్తి విశ్వాసంతో ఉన్నారని ఆయన అన్నారు మరోసారి నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి అధికారంలోకి రావటం పక్క ఖాయమన్నారు దేశవ్యాప్తంగా కాంగ్రెస్కు డిపాజిట్ గల్లంతు ఖాయమని తెలంగాణలో కాంగ్రెస్ ఏర్పడ్డా నాలుగు నెలల్లో ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు 420 హామీలపై ప్రజలు తిరగబడుతున్నారని  కాంగ్రెస్ నాయకులు 100 రోజుల్లో  అమలు చేస్తామన్న 6 గ్యారంటీలలో ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగటానికి వస్తున్నారని ప్రజలందరూ అలాంటి వారిని నిలదీయాలని ఆయన అన్నారుఈ కార్యక్రమం లో కనగాల వెంకటరామయ్య పార్లమెంట్ తాండ్ర వినోద్ రావు సతీమణి  తాండ్ర వినిలా రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి నరేందర్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ గుండ శ్రీనివాస్ రెడ్డి నల్లగట్టు శ్రీనివాస్ అనంతలు ఉపేందర్ కళ్లెం విజయ రెడ్డి బూత్  అధ్యక్షులు ఎలగందుల వీరభద్రం పాసినేని సంతోష్ బానోత్ గణేష్ జడల శరత్ కోసూరి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి నుండి కాంగ్రెస్ పార్టీలోకి 80 కుటుంబాల చేరిక



**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-**

రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కష్టపడి పనిచేసి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న త్రిబుల్ ఆర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని రేమడిచర్ల గ్రామానికి చెందిన బిఆర్ ఎస్ పార్టీకి చెందిన 80 కుటుంబాలు బుధవారం మండల పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇప్పటికే మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ పార్టీకి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు రాజీనామాలు చేసి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరారు.మాజీ సర్పంచ్ పురుషోతం రాజు,ఎంపీటీసీ వెంకయ్య, కొత్తపాలెం గ్రామానికి చెందిన రామదండు తదితరులకు సుధాకర్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి పార్టీ కండువాలను మెడలో వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వం లో ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్నారని ఆ పార్టీ నాయకుల పై విసిగిపోయిన ఆగ్రహంతో ఉన్నారన్నారు.అందుకే ప్రజలు టిఆర్ఎస్ పార్టీ నిజస్వరూపాన్ని తెలుసుకుని ఆ పార్టీని వీడి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నార న్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి పేద ప్రజల అభిమానాన్ని పొందిందన్నారు.పేద ప్రజల అభివృద్ధి చేయంగా రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు.ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామసహాయం రఘురామ రామ్ రెడ్డికి మండలం నుండి అత్యధిక మెజార్టీ అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరెడ్డి, బండారు నరసింహరావు, అనుమోలు కృష్ణారావు, యన్నం పిచ్చిరెడ్డి,సామినేని చెన్నకేశవరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, కంచర్ల వెంకటనర్సయ్య, పిల్లి బోసు,మంద కాంతారావు,సామినేని రాజా,బుర్రా నారాయణ, అంకశాల శ్రీనివాసరావు, గుడ్ల రత్నబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటాం..

**- కైకొండాయిగూడెం ఆత్మీయ సమ్మేళనంలో రఘురాం రెడ్డి**

**- కేంద్రంలో కాంగ్రెస్ రావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు వివరించండి: ప్రసాద్ రెడ్డి**





**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్ :-**

నాడు ఎన్నో త్యాగాలు చేసి, తెలంగాణ సాధనకు కృషి చేసిన పోరాట యోధులందరికీ అండగా ఉంటామని కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. బుధవారం కైకొండాయిగూడెం వద్ద నిర్వహించిన ఉద్యమ యోధుల ఆత్మీయ సమ్మేళన%శీ%లో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందేలా చూస్తామని అభయ మిచ్చారు.

**మీ సేవలు అమూల్యం: పొంగులేటి ప్రసాద్ రెడ్డి**

ప్రస్తుతం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు జరుగుతున్న ఈ ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కారుల పాత్ర ఎంతో కీలకమైందని కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేసుకుందామని పల్లె పల్లెనా ప్రచారం చేయాలని, రఘురాం రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేవీ. కృష్ణా రావు, ఉద్యమకారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సంపదను కొల్లగొట్టే బిజెపి ని ఓడిద్దాం




టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)– పార్లమెంటు ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ వామపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్యా దేవా నాయక్ లు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం మండలస్థాయి జనరల్ బాడీ సమావేశం జరిగింది, ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపి భారత దేశాన్ని రక్షించుకోవాలని కోరారు. బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాల పాలనలో దేశం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. నిరుద్యోగం,




ద్రవ్యోల్బణం పెరుగుదల, అశాంతి, అత్యాచారాలు విలయతాండవం చేస్తున్నాయని తెలిపారు. కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ గెలుపు కోసం సిపిఎం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నర్సింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, పూనెం స్వామి, కుంజ రమేష్, దినసరి వీరాస్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి, గుమ్మడి ఎర్రయ్య, దనసరి సుదర్శన్, జోగ దశరథ్, ఈసం చుక్కమ్మ, రామకృష్ణ, బిజ్జ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రేపటినుండి నైతిక వికాస కార్యక్రమాలు

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–భద్రాచలం వికాసతరంగిణి ఆధ్వర్యంలో ప్రజ్ఞ విభాగం నిర్వహణలో బాలలకు నైతిక వికాస కార్యక్రమాల వేసవి శిబిరం ఈ నెల 10 వ తేదీనుండి 31 వరకు భద్రాచలం శ్రీజీయర్ మఠం లో జరుగుతుందని నిర్వాహకులు కమలారాజశేఖర్, రఘు పుంగావాచార్యులు, చారుగుళ్ల శ్రీనివాస్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ వేసవి శిబిరం పూర్తిగా ఉచితం అని, పాఠశాల బాలలకు నైతిక, ఆధ్యాత్మిక విషయాల శిక్షణ ఉంటుందని,ప్రతిరోజూ సాయత్రం 5 నుండి 6 వరకు గంటపాటు జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో ఆధ్యాత్మిక శ్లోకాలు , భారత, భాగవత, రామాయణాలలోని నీతి కథలు చెప్పడం జరుగుతుందని,ఈ ఉచిత వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొనదలచిన బాల బాలికలు మే నెల 10 వ తేదీ సాయంత్రం 5 గంటలకు శ్రీ జీయర్ మఠం వద్ద హాజరు కావలసిందిగా నిర్వాహకులు తెలియజేశారు. వివరాలకు కమల రాజశేఖర్ 9908422500, రఘుపుంగవాచార్యులు. 6304215115, చారుగుళ్ళ శ్రీనివాస్. 9848351075. వారిని సంప్రదించమని తెలిపారు.

## కూలీలు రూ 300 లకు తగ్గ పని చేయాలి

**–ఉపాధి హామీ పనిని పరిశీలించిన డిఆర్డిఓ అడిషనల్ పిడి ఎన్ రవి..**



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పని కూలీలు రూ 300 లు కూలికి తగ్గ పని చేయాలని డిఆర్డిఓ అడిషనల్ పిడి ఎన్ రవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని నర్సాపురం పంచాయతీ పరిధిలోని పెద్దమ్మ తల్లి చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పనులను డిఆర్డిఓ అడిషనల్ పిడి పరిశీలించారు. ఈ సందర్భంగా పని ప్రాంతంలో వేసవికాలం దృశ్య ఏర్పాటు చేసిన సౌకర్యాలు టెంటు, మంచినీరు, హెల్త్ కిట్టు వంటివి తనిఖీ చేసి సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలు ప్రతిరోజు ఉదయం తొందరగా పనికి హాజరై వేసవికాలం దృశ్య తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవాలని, వేతనానికి తగ్గ పని చేయాలని సూచించారు. అనంతరం కూలీలతో పాటుగా మట్టి తవ్వి పని చేశారు. ఆయన వెంట ఏపీవో ప్రమీల, ఈసీ వెంకటేశ్వరావు, టెక్నికల్ అసిస్టెంట్ కల్లోజీ పద్మ, పంచాయతీ కార్యదర్శి పాషా, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకట బిక్షం గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో పాల్వంచలో ఫ్లాగ్ మార్చ్

**–మార్చ్ ఫాస్ట్ ప్రారంభించిన పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్.**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో పాల్వంచలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం నాడు కొత్తగూడెం డిఎస్పి సతీష్ కుమార్ మాట్లాడుతూ రానున్న లోక్సభ ఎన్నికల్లో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎటువంటి విద్రోహ చర్యలకు పాల్పడకూడదని అలాంటి వ్యక్తులు ఎవరైనా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిజాయితీగా ప్రజాస్వామ్య పద్ధతి పాటిస్తూ ఓటర్లంతా తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణం వల్ల వినియోగించుకోవాలని కోరారు. అనంతరం క్లాత్ మార్చి డిఎస్పి కార్యాలయం నుండి బయలుదేరి బస్టాండ్ సెంటర్ అంబేద్కర్ సెంటర్ దమ్ము పేట సెంటర్ మీదుగా సబ్ స్టేషననుడి మున్సిపల్ ఆఫీస్ కార్యాలయం మీదుగా రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్ నుండి సీఐఎస్.పి కార్యాలయానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాల్వంచ సీఐ వినయ్ కుమార్ , ఎస్సై రాము, సిఆర్పిఎఫ్ పోలీస్, బూర్గంపాడు ఎస్ఐ సుమన్ ,రాజమౌళి, కుమార్, స్వప్న ఎస్ఐ తదితరులు పాల్గొన్నారు.



## మోసపూరిత మాటలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

**– బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ**



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) – అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ ల పేరుతో మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ ఆరోపించారు. బుధవారం తిప్పనపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మెడలు వంచి అమలు అయ్యే విధంగా కొట్లాడాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం ఎంతో ముఖ్యమన్నారు. ఢిల్లీలో సైతం తెలంగాణ వాని వినిపించాలంటే నామా గెలుపు అవసరమన్నారు. ప్రతి ఒక్కరు కారు గుర్తుపై ఓటు వేసి నామను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధారా వెంకటేశ్వరరావు (బాబు), జడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు మేడా మోహన్ రావు, మండల నాయకులు గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, సత్తి నాగేశ్వరరావు, మారుతి సత్యనారాయణ, కళ్లెం వెంకటేశ్వర్లు, రామిశెట్టి సరళ, సయ్యద్ గఫారు, అంచ శీను, లింగమూర్తి, అఫ్జల్, కావూరి రమేష్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## పినపాక నియోజకవర్గం నుండి బలరాంకి అధిక మెజార్టీ ఖాయం

**– అఖిల పక్షం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం.**

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– పినపాక సోషల్ మీడియా కోఆర్డినేటర్ అత్తి లక్ష్మి నారాయణ, ఎంపిటిసి పోలిశెట్టి హరీష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా రాహుల్ గాంధీని ప్రధాన మంత్రి ని చేయడమే లక్ష్యంగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు పినపాక మండలం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య సూచనలతో జానంపేట గ్రామ పంచాయతీ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ హస్తం గుర్తు పై ఓటు వేసి అఖండ మోజార్టీతో గెలిపించవల్సిందిగా కొత్త గుంపు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో సూత్రాలను వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బలరాం నాయక్ ని ఎంపిగా గెలిపించే భాధ్యత మనం తీసుకుంటే,కేంద్ర మంత్రి గా తిరిగి పంపించే భాధ్యత సోనియమ్మ తీసుకుంటుందన్నారు. ఏజెన్సి గ్రామాలను అభివృద్ధి చేసిన ఘనత బలరాం నాయక్ దని ఈ సందర్భంగా తెలియచేసారు .ఈ కార్యక్రమంలో పాటిబండ్ల సత్యనారాయణ జరుపుల రాము నాయక్, సుతారపు వీరన్న, ఎస్.కె.బాస్మియా, తోలం రాము , పోలిశెట్టి నరేంద్ర, కందుకూరి శ్రీను, మేడ్చెర్ల సమ్మయ్య, మెరుగు లక్ష్మణ్ యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 09, మే 2024

# జెడ్పీఎస్ఎస్ ఇల్లందు 21 ఫీట్ విద్యార్థులను అభినందించిన ఎంఈఓ శ్రీనివాసరావు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు పట్టణంలోని జడ్పీఎస్ఎస్ 21 ఫీట్ పాఠశాల విద్యార్థులు ఇటీవల ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినందుకు ఆ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను హెచ్ఎం యాదమ్మను ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు, మండల్ నోడల్ అధికారి టివిఆర్ఎన్ స్వామి అభినందించారు. ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ జడ్పీఎస్ఎస్ 21 ఫీట్ పాఠశాల హెడ్ మిస్ట్రెస్ యాదమ్మ ఆధ్వర్యంలో పదికి పది మంది విద్యార్థులు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఎస్ఎస్సి ఫలితాలలో ఉత్తీర్ణులయ్యారు. నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు పాఠశాల హెడ్ మిస్ట్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు మండల నోడల్ అధికారి టివిఆర్ఎన్ స్వామి హాజరై మాట్లాడారు. నేడు ప్రైవేటు పాఠశాలల తొ ఏమాత్రం తీసిపోకుండా ధీటుగా 21 ఫీట్ జెడ్పి హైస్కూల్ లో చదువుతున్న పదిమంది ఎస్ఎస్సి విద్యార్థులు పదికి పది మంది ఉత్తీర్ణులు కావడం నిజంగా అభినందనీయమని ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి పిల్లి శ్రీనివాసరావు, మండల్ నోడల్ అధికారి టీవీఆర్ఎన్ స్వామి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో



చదివే విద్యార్థిని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు అధ్యాపకులు కృషి చేస్తే ఇలాంటి ఫలితాలు సాధించవచ్చునని హెచ్ఎం యాదమ్మ నిరూపించారని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు కూడా శ్రద్ధ తీసుకోవడం మూలంగానే ఈ విజయం సాధించినట్లుగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తొమ్మిది పది విద్యార్థులకు తో పాటు సిహెచ్ఎంస్, టీచర్స్తదితరులు పాల్గొన్నారు.

# మతోన్మాద ఫాసిస్ట్ బిజెపిని ఓడించాలి




**- న్యూ డెమోక్రసీ పార్టీలు బరపరుస్తున్న మోకాళ్ళ మురళి కృష్ణను గెలిపించండి**

**- రోడ్ షోలో న్యూడెమోక్రసీ నేతల పిలుపు**

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–పార్లమెంటు ఎన్నికల్లో మతోన్మాద ఫాసిస్టు బిజెపిని ఓడించాలని,మహబూబాబాద్ పార్లమెంట్ నియోజక వర్గానికి సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ పార్టీల అభ్యర్థి మోకాళ్ల మురళి కృష్ణ ను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు,టి. శ్రీనివాస్,కే.గోవర్ధన్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు ఇల్లందు పట్టణంలో కామ్రేడ్ మోకాళ్ళ మురళీకృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరుతూ బుధవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ నుండి జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, బుగ్గవాగు బ్రిడ్జి, మెయిన్ బజార్,కొత్త బస్టాండ్,గోవింద్ సెంటర్ వరకు రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం–ఎల్) న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు అధ్యక్షతన గవర్నమెంట్ హాస్పిటల్,న్యూబస్టాండ్ సెంటర్లో జరిగిన రోడ్ షోలో వారు ప్రసంగించారు. మతోన్మాద బిజెపి గత పది సంవత్సరాల పాలనలో రైతు కార్మిక ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి కార్పొరేట్ కంపెనీలకు దేశ సంపదనంతా కట్టబెట్టిందని అన్నారు. నల్లధనాన్ని బయటకు తీసి పేద ప్రజలను ధనవంతులను చేస్తానని ప్రగల్బాలు పలికి మోసం చేసిందన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీని విస్మరించిందన్నారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు కూడా దోపిడి వర్గాల కొమ్ము కాసేవేనని



విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతానికి సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించాలని,ఈ క్రమంలో అనేకమంది విప్లవ నాయకులు, కార్యకర్తలు తమ అమూల్యమైన ప్రాణాలను అర్పించిన చరిత్ర న్యూడెమోక్రసీదే అన్నారు. ఇలాంటి విప్లవ పార్టీల అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీ కృష్ణ కుండ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. ఈ రోడ్ షోలో అభ్యర్థి మోకాళ్ల మురళీకృష్ణ ప్రచార వాహనం పై ప్రజలకు అభివాదం చేసారు. పట్టణ ప్రజలను అరుణోదయ కళాప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు, ఎన్నికల ఏజెంట్ గౌని ఐలయ్య, కన్వీనర్ జడ సీతారామయ్య, కో-కన్వీనర్ బండారి ఐలయ్య నాయకులు కొక్కు సారంగ పాణి, యాకన్న, పొడుగు నరసింహారావు,గౌని నాగేశ్వరరావు, అనురాధ,తోడేటి నాగేశ్వరరావు, డి.ప్రసాద్,నందగిరి వెంకటేశ్వర్లు, ఎండి.రాసుద్దీన్, ఎల్.విశ్వనాథం, పూణెం రంగన్న, కల్తి వెంకటేశ్వర్లు, ఎట్టి నరసింహారావు, బచ్చలి సారన్న,బట్టు ప్రసాద్, జడ సత్యనారాయణ, బొగ్గరపు సంగయ్య, ముసలి సతీష్, వాంకుడోత్ సరోజిని,బొగ్గారపు వెంకన్న, యనగంటి చిరంజీవి, జోగ కాంతారావు,బానోత్ ఊక్ల, జనగం వాసు,వాంకుడోత్ మోతిలాల్, మోకాళ్ళ రమేష్, యదలపల్లి సత్యం, మోకాళ్ళ కృష్ణ, వీరమల్ల ఉమా,మోకాళ్ళ సుగుణ,కొండపల్లి శ్రీను, ఇరప రాజేష్, నోముల భానుచందర్, బత్తిని సత్యం, హర్ష, రామ్ చందర్,చింత నర్సింహా రావు, పూనేం కోటన్న, గొగ్గెల రాజు,అటికం శేఖర్, మాలు, జోగ కృష్ణ, మాంగ్య, పూనెం లక్ష్మీనారాయణ, సంతు,రజిత, కొప్పుల శ్రీనివాస్, రామిశెట్టి నరసింహారావు, డి.మోహన్ రావు,పల్లి సుధాకర్, మండల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో కమలం వికసం తథ్యం

**– బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్ )– మూడవసారి దేశంలో మోడీ సర్కారే వస్తుందని ఖమ్మంలో కమలం వికాసం తథ్యమని ,బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అన్నారు .భారతీయ జనతా పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం పాల్వంచ కేటీపీఎస్ సెంట్రల్ ఆఫీస్ ఏరియాలో ఉద్యోగులను కలిసి ఓట్లను అభ్యర్థించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి అన్ని వర్గాల నుండి విశేష స్పందన లభిస్తుందని, ఎక్కడ చూసినా మోడీ జపం తప్ప మరేది వినిపించడం లేదని అన్నారు. ప్రపంచంలోనే భారతదేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ఆయన విశేష కృషి చేస్తున్నారన్నారు. ఈసారి ఖమ్మం పార్లమెంట్ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెరువు శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు రపాక రమేష్, మాజీ ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు గంధం నాగేంద్ర ప్రసాద్, జైన్ కుమార్,యస్సి మోర్చా పట్టణ అధ్యక్షులు కల్లోజు నాగరాజు, అవినాష్, వంశీ,మావిడి వినోద్,తదితరులు హాజరయ్యారు.

# ఇంటింటా బిజెపి ఎన్నికల ప్రచారం



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మహబూబాబాద్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి అజ్మీర సీతారాంనాయక్ గెలుపును కాంక్షిస్తూ బిజెపి గుండాల మండల అధ్యక్షుడు సోలం సతీష్ ఆధ్వర్యంలో బుధవారం గుండాల మండల కేంద్రంతో పాటు సాయనపల్లి, దామరతోగు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి ఇరుప ప్రకాష్, ఈసం రవీందర్, గొగ్గల కృష్ణ, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రామసహాయంకు మద్దతు తెలిపిన బిసి సంక్షేమ సంఘం

అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)–కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అభ్యర్థి రామ సహాయం రఘు రామరెడ్డికి బిసి సంక్షేమ సంఘం మద్దతు తెలిపింది. ఈ మేరకు బుధవారం అశ్వారావుపేటలో జరిగిన సమావేశంలో బిసి సంక్షేమ సంఘం జల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ బిసిలకు న్యాయం జరగాలంటే బిసి కుల గణన జరగాలంటే మన బిసి సోదరులమందరం ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయంకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లింగిశెట్టి వెంకటేశ్వరరావు, వీరంకి నాగ సుబ్బారావు, పేరం నాగబాబు, దండాబత్తుల నరేష్, బండారు సాయి, వెంకన్న, కొట్టె శ్రీనివాసరావు, మంగరాజు, రాము, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో ఉత్తుత్తి సేవలు

- రోగుల పట్ల కానరాని కారుణ్యం
- యాజమాన్య ప్రకటనలు ప్రగల్భాలకే పరిమితం
- ఉత్పత్తి మీద ఉన్న దృష్టి సంక్షేమం పట్ల చూపని యాజమాన్యం
- ఏఐటీయూసీ







కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియూసి నాయకత్వం సింగరేణి ప్రాధాన ఆసుపత్రిని సందర్శించడం జరిగింది. వారి దృష్టికి కొన్ని సమస్యలు రావడం జరిగింది. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగుల సేవలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. యాజమాన్యం సంక్షేమానికి పెద్దపీట వేసామని ప్రకటనలు గుప్పిస్తుందే తప్ప ఎక్కడ పట్టి వెతికిన కానీ కార్మికుల పట్ల రోగులపట్ల కానరాని సంక్షేమం. కార్మికులు తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ఎండనక వాననక అహర్నిశలు కష్టించి తమ రక్తాన్ని చెమటగా మార్చి సింగరేణికి లాభాల సిరులు కురిపిస్తుంటే యాజమాన్యం కార్మికుల సంక్షేమాన్ని ప్రకటనలకే పరిమితం చేసి కార్మికుల ఆరోగ్యం పట్ల సంక్షేమం పట్ల నిర్లక్ష్యం చూపుతుంది. కార్మికుడు ఆరోగ్యంగా ఉంటేనే ఉత్పత్తి సాధ్యం అనేది తెలుసుకోవాల్సిన అవసరం యాజమాన్యానికి ఎంతైనా ఉంది. సింగరేణి ప్రధాని ఆసుపత్రిలో రోగులకు సరైన వైద్యం మరియు సౌకర్యాలు అందక నానయాతన పడుతున్నారని క్యాజువాలిటీలో అత్యవసర చికిత్స కోసం అడ్మిట్ అయ్యే రోగులకు వారు వచ్చిన వాహనం నుండి దిగి డాక్టర్ వద్దకు వెళ్లడానికి కనీసం స్ట్రేచర్, వీల్ చైర్ సౌకర్యం కల్పించడం లేదని క్యాజువాలిటీ అడ్మిట్ అయిన రోగులు, కాలకృత్యాలు లేబరేటరీ శాంపిల్స్ ఇవ్వడానికి స్వీపర్ కూడా అందుబాటులో లేకుండా ఉంది. తాజాగా ఒక రోగి మూత్ర పరీక్ష కొరకు శాంపిల్ తీయడానికి స్వీపర్ లేక రోగి యొక్క అటెండర్ తోనే స్వయంగా మూత్రం సేకరించిన శాంపిల్ ను పరీక్ష నిమిత్తం పంపడం ప్రధానాస్పత్రి నిర్వహణ తీరు ఎంత బాగుందో యాజమాన్యం తెలియజేయాలని సింగరేణి కాలేజ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి సెంట్రల్ సెక్రెటరీ వంగా వెంకట్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు అంతేకాక ఓపి లో పేషెంట్స్ చికిత్స కొరకై వచ్చి గంటల తరబడి క్యూలో మందులు తీసుకోవాల్సి వస్తుంది. సరైన సంఖ్యలో ఫార్మసిస్టులు లేక క్యూలో రోగులు నిల్చోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఎండాకాలంలో ఓపిలో రోగులు త్రాగడానికి మంచినీటి సదుపాయం కూడా లేదు. ఆసుపత్రిలో కోతుల కుక్కల సంచారం బజార్ను తలపిస్తుంది. ఇకపోతే ఐఎంఈ పి ఎం ఈ లకు అన్ని ఏరియాల నుండి కార్మికులు ఫిట్నెస్ కోసం వస్తుంటారు. వారికి ఇక్కడ చుక్కలు కనపడుతున్నాయి, ఇక్కడ సరైన రిపోర్ట్స్ రాక వారిని వారాల తరబడి తిప్పుతూ అవసరం లేకుండా నిమ్స్ మరియు ఇతర కార్పొరేట్ ఆసుపత్రులకు పంపి నరకం చూపిస్తున్నారు. రోగాలు లేని వారికి రోగాలు ఉన్నాయని తిప్పుతున్నారు. రోగుల బాత్రూమ్స్ యూరినల్స్ పడకలు ఎంతో అపరిశుభ్రంగా ఉండి వాటిని వాడలేని విధంగా తయారయ్యాయి. రిఫరల్ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లిన రోగులకు అక్కడి డాక్టర్లు రాసిన మందులు ఇక్కడ ఇవ్వరు వాటి స్థానంలో సబ్సిట్యూట్ మందులు ఇస్తారు అవి సరిగా పనిచేయక రోగులు ఇబ్బందులు పడుతున్నారు, అవి కూడా నాణ్యతలేని ఎల్వన్లో కొనుగోలు చేసిన మందులు. అదేవిధంగా అంబులెన్సులు అందుబాటులో ఉండవు, ఒక్కో దాంట్లో ఇద్దర్ని పంపుతున్నారు, ఉన్నవాటికి ఏసీ సౌకర్యం లేక రోగులు అవస్థలు పడుతున్నారు. పర్మనెంట్ డాక్టర్ల స్థానంలో కాంట్రాక్ట్ డాక్టర్లు పనిచేస్తున్నారు వారు రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇన్ని దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ప్రధానాస్పత్రి కార్మికులకు వారి కుటుంబాలకు రిటైర్డ్ ఉద్యోగస్తులకు ఏం భరోసా ఇస్తుందని వంగా వెంకట్ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. వేలకోట్ల రూపాయలు లాభాలు కూడపెడుతున్న కార్మికులకు ఆసుపత్రిలో సరైన వైద్యం అందించాలని మరియు పూర్తిస్థాయిలో సిబ్బందిని నియమించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆసుపత్రిలో సేవలను మెరుగుపరచకపోతే తొందర్లోనే ఒక ప్రణాళికను రూపొందించి పెద్ద ఎత్తున అన్ని ఏరియాలో ఆందోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆసుపత్రిని సందర్శించిన వారిలో కొత్తగూడెం ఏరియా సెక్రటరీ వి మల్లికార్జునరావు, శ్రీనివాస్, క్రిస్టఫర్, తోటరాజు, లక్ష్మీనారాయణ, రత్నం, శాంతి కుమార్, తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



అశ్వారావుపేట సూర్య, మేజరన్యూస్)–ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న బిఆర్ఎస్ నాయకులు మండల పరిధిలోని అచ్యుతాపురం, మద్దికొండ, జమ్మిగూడెం గ్రామ పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలను కలిసి ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న నామ నాగేశ్వరరావుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ క్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి బుధవారం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉన్న పరిస్థితులు దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఓట్లు వేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధు డబ్బులూ ఇవ్వకుండా ఉండటంతో ప్రజలలో వ్యతిరేకత వచ్చిందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కెసిఆర్ బస్సు యాత్రలో పాల్గొనే కార్యకర్తలను చూసి ఓటమి భయంతో రాత్రికి రాత్రి రైతు బంధు డబ్బులూ వేశారని అదికూడా రెండూ సార్లు పడవలసిన డబ్బులకు ఒకసారివి మాత్రమే వేశారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థులను పార్లమెంట్ లో ప్రశ్నించే గొంతులను గెలిపించు కోవాలని, కారు గుర్తుపై ఓటు వేసి నామాను గెలిపించు కుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస ప్రకాష్ రావు, మండల నాయకులు తాడేపల్లి రవి, కాసాని చంద్రమోహన్, అంకత మల్లిఖార్జున రావు, మందపాటి మోహన్ రెడ్డి ఆయా గ్రామ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి.





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ పట్టణ ప్రాంతానికి చెందిన సీతారాం పట్టణంలో దూల శ్రీనివాసరావు అనే వ్యక్తి వడదెబ్బతో మృతి చెందినట్లు సమాచారం. రోజువారి కిరాణా షాపు నిర్వహిస్తున్న మృతుడు బుధవారం హఠాత్తుగా స్పృహ తప్పి పడిపోవడం జరిగింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు శ్రీనివాసరావును వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం..



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వనమా గాంధీ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా షాపులు, ఇంటింటికి తిరుగుతూ ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు. ఈవీఎం మిషన్లోని మూడో నెంబర్ ఎన్నికల గుర్తు హస్తం గుర్తు అని నమూనాతో ప్రచారం చేశారు. కాంగ్రెస్ పరిపాలన ప్రజలు ఆమోదించదగ్గ పరిపాలన చేస్తుందని, ఆరు గారెంటీలలో మూడు గ్యారెంటీలను అమలు చేస్తున్నామని, పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు., ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పర్సా వెంకటేశ్వరావు, బాణావత్ భీముడు, ఇనపనూరి జమలయ్య, భూక్యా చెన్నయ్య, మరిదు రామకృష్ణ, బొల్లి కొండ సత్యనారాయణ, చల్లా లక్ష్మణరావు, మహిళా నాయకురాలు రుంజా బుచ్చమ్మ, బోడ పద్మ,, పివిఆర్ యూత్, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## మాలోత్ కవిత గెలుపు కోసం విస్తృత ప్రచారం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థిని మాలోత్ కవితను గెలిపించాలని స్థానిక 21 వ వార్డు లొ పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం నాడు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక నాయకులు దిండిగల రాజేందర్ ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు ఎస్.కె అబ్దుల్ నబీ లు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో లో ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసి చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 14 పార్లమెంట్ లు గెలిస్తేనే ఈ ఆరు గ్యారెంటీలు సాధ్యమైతాయని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి మాయ మాటలు చెప్పి మళ్లీ మోసం చేయడానికి కొత్త అబద్ధం చెబుతున్నాడని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉండాలంటే కేసీఆర్ తోనే సాధ్యమైతదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, 11వ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీను, పట్టణ పరచూరి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సర్దార్, నీళ్లుగొండ కిరణ్, మద్ది మల్లేష్,ధనాల వాసు, నీలం రాజశేఖర్, పాలడుగు రాజశేఖర్, అనిప, చోటు, యాకుబ్బి, సారమ్మ, పాల్గొన్నారు.



## నామా గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు.-కూసన వీర భద్రం

చుంచుపల్లి,సూర్య (మేజర్న్యూస్ )– ఖమ్మం పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు గెలుపు కాంక్షిస్తూ కూసన వీర భద్రం ఆద్వర్యం లో బాబు క్యాంప్ పంచాయితీ లోని 199, 200 బూత్ లలో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కూసన మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది, ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్క హామీను అమలు చేయలేదన్నారు. కేసీఆర్ హయాంలో నిరంతర కరెంటు సరఫరా లో ఎటువంటి సమస్యలు తలెత్త లేదని ఇప్పుడు కరెంటు సరఫరా సమస్యలతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి మహిళకు నెలకు రూ 2,500 , వృద్దులు పెన్షన్ రూ 4000 హామీలు అమలు కావటం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గడప గడపకు తిరుగుతూ ఓటర్లను నామా కి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించవల్సిందిగా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎలుక చందర్, ఎల్దండి సదా మోహన్,రవి, యోగానందం నవీన్, దీపక్,బాబా,పి లలిత,లల్లీ,లలిత,కళావతి,మున్నీ, రుబీనా, జుబేద తదితరులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 09, మే 2024

# అర్హులైన నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరీ చేయాలి

### –దళిత ప్రజాసంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు



భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):– అర్హులైన నిరుపేద దళితుల కు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రభుత్వం మంజూరి చేయాలని దళిత ప్రజా సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు అన్నారు. పట్టణంలో గల ఏం సి కాలనీ యందు మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు జరిగినది.బుధవారం జరిగిన సమావేశమునకు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు అల్లాడి జయరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.. గత టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సొంత ఇంటి కల నెరవేరుతుందని అర్హులైన నిరుపేదలు ఎంతో ఆశతో ఎదురు చూశారని కానీ పదేండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుపేదలను గుర్తించలేదని ప్రభుత్వ మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.. కాంగ్రెస్ ప్రభుత్వ%శీ% సొంత ఇంటి కల నెరవేరుస్తుందని కరులైన పేదలు ఆశతో ఎదురుచూస్తున్నారని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇందిరమ్మ ఇండ్లు మార్చి నిరుపేదలకు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.. సొంత ఇండ్లు లేక నిరుపేదలు అద్దె ఇళ్లలో నివసిస్తూ ఇంటి అద్దెలు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని దినసరి కూలి పనులు చేసుకుని పొట్ట పోషించుకునే నిరుపేదలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనుక వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇందిరమ్మ ఇండ్లగా మార్చి సొంత ఇల్లు లేని వారికి అందజేసి న్యాయం చేయాలని గతంలో జిల్లా కలెక్టర్ భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుకు వినతి పత్రం అందజేసి న కూడ న్యాయం జరగలేదని తెలిపారు.. ఇప్పటికైనా ఏ ఏం సి కాలనీ కి చెందిన అర్హులైన పేదలకుడబల్ బెడ్ రూమ్ లలో అవకాశం కల్పించాలని, నిరుపేదలు ఇల్లు లేక నెలకి రూ 4000, 5000 లు ఇంటి అద్దె చెల్లిస్తూ దుర్భరమైన జీవితాన్ని అనుభవిస్తున్నారని ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే ఆలోచించి నిరుపేదలైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇప్పించాలని కోరారు.. ఈ కార్య క్రమానికి అల్లాడి జయరాజ్ బర్ల రామకృష్ణ దేగల రాజు,కుసిని శ్యాంసుందర్, వంశీ,సామెల్ రాజ్, రాజేష్, సాత్విక్, సందీప్, సాయి, ఉదయ కాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో రామ సహాయం గెలుపుకై ప్రచారం

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)– మున్సిపాలిటీ పరిధిలోని న్యూ గొల్లగూడెమ్ 16వ వార్డు లో పార్లమెంట్ నియోజకవర్గ సిపిఐ పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి గెలుపుకై కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేయడమైనది.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగానే ఆరు గ్యారంటీలలో, ఉచిత బస్సు, ప్రమాద బీమా, ఉచిత కరెంటు ఇచ్చిందని మిగతా హామీలను కూడా పార్లమెంటు ఎలక్షన్ కోడ్ అవ్వగానే తప్పక నెరవేరుస్తుందని ప్రతి ఒక్కరూ కూడా మన పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురామ రెడ్డి సీరియల్ నెంబర్ 3 తప్పక గుర్తుంచుకొని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మాచర్ల రాజకుమారి మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, నగేష్, ఈశ్వర్ , కైసర్ , సాయి అక్బర్, సిపిఐ కార్యకర్తలు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థుల తోనే భర్తీ చేయాలి

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–డి ఎస్ సి ప్రకటనలో ఏజెన్సీ ప్రాంతంలో



వంద శాతం ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థుల తోనే భర్తీ చేయాలని, జీవో నెంబర్ 3 పై మరో ఉద్యమానికి సిద్ధం కావాలని సేవాలాల్ సేన ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాలోతు శివనాయక్ డిమాండ్ చేశారు.బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో జిల్లా నాయకుడు జర్పుల సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగుల భవిష్యత్తు అనే నినాదంతో అన్ని సంఘాలు సంఘటితమై తాసిల్దార్, ఆర్డిఓ, ఐటిడిఏ, కలెక్టరేట్, మంత్రులు, ఎమ్మెల్యేల, ఇంటి ఎదుట ఆందోళన, నిరసన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టకపోతే ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన నిరుద్యోగ యువత కు మరింత అన్యాయం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. నూతన ప్రభుత్వం తక్షణమే స్పందించి డీఎస్సీ నోటిఫికేషన్ సవరణ చేయాలి, ట్రైబల్ అడ్వైజర్ కమిటీని ఏర్పాటు చేయాలి, జీవో నెంబర్ 3 స్థానంలో మరొక జీవో ని అసెంబ్లీలో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని లేని యెడల ఏజెన్సీ ప్రాంతంలో పనిచేస్తున్న 33 తెగలకు చెందిన కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, గూడాలు,తండాలు మమేకమై దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు భీముడు నాయక్ ,వంశీ నాయక్ రాజు నాయక్ సంతోష్ నాయక్ ,కుమార్ నాయక్ , శ్రీను నాయక్, గాంధీ నాయక్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్ లో ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈద్ మిలా



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో ముస్లిం సోదరుల , వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఈద్ మిలాప్ (రంజాన్ ఆత్మీయ సమ్మేళనం) కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేయడం జరిగింది. వర్క్ షాప్ హెచ్.ఓ.డి, టి.శ్రీకాంత్ పర్యవేక్షణలో ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, జమాతే ఇస్లాం హింద్ అధ్యక్షులు ఎం.డి బాసిద్, జంజం మజీద్ మౌలానా గౌసుద్దీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా డుతూ లో ప్రతి ఒక్కరీ కుల మతాలు వేరైనా పూజించేది, ప్రార్థించేది, అందరూ దేవుని మాత్రమే, అది అల్లా అయినా, ఏసుక్రీస్తు యెహోవా అయిన, దేవుడైన అందరికీ ఒక్కడే అని ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించడం జరిగింది. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులని ప్రేమగా ఓర్పుగా వారు చెప్పిన విషయాలను తూచా తప్పకుండా పాటిస్తే మనం దేవుని పూజించినట్టే, వర్క్ షాప్ లో జరిగిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో హిందుస్, ముస్లిమ్స్ క్రిస్టియన్స్, అన్ని కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని, దీని విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది, వర్క్ షాప్ నందు ప్రతి సంవత్సరం దసరా, రంజాన్, క్రిస్టమస్ భారీ ఎత్తున సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవడం వర్క్ షాప్ లో ఆనవాయితీగా వస్తున్నదని ఈ సందర్భంగా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో వర్క్ షాప్ ఇంజనీర్స్ బి. శంకర్, ఉపేందర్ బాబు, ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఏ ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, సూపర్వైజర్స్ వై రవి, రమేష్ బాబు, నాగమోహన్, భానుచందర్, మనోజ్, యాకుబుద్దీన్, రామచందర్, నాయకులు అశోక్, ఐమంత్స్, వెంకటస్వామి, గౌరీ వరప్రసాద్, కర్ణాకర్, జయరాజ్, రాజేందర్, గుగ్గిల శ్రీనివాస్, కిరణ్, దుర్గ ప్రసాద్, మహేష్, నరేష్, నరసింహ, శ్రీమన్నారాయణ, గోపాల్, వై.ఈశ్వరరావు, చందులాల్, బాబర్ పాషా, ఎండి గౌస్, అధర్, అస్గర్ అలీ, ఎస్ కె రియాజ్, రహీం, అలీ బేగ్, అల్తాఫ్, ముజాహిద్, శ్రీకాంత్ శర్మ, సుందర్రాజ్, దేవేందర్, పి.ఆర్.సి.రెడ్డి, టిఆర్ఎస్ రాజు, శ్రీనివాస్, మురళి మహేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సురేష్ ఈశ్వర్, ఉపేందర్, చంద్రశేఖర్, గిరిబాబు, శ్రీనివాస్, బెల్లంకొండ, సాంబశివరావు, రామాచారి, ప్రకాష్ పరశురాం, ఆల్ ట్రేడ్ అప్రెంటిసులు శ్రీకాంత్, శ్రీనివాస్, అఖిల్, గౌస్ పాషా, మిత్రులు, శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ అయిన కార్మికులకు క్లిష్టమైన జబ్బుల వైద్య ఖర్చులు కోల్ ఇండియా మాదిరిగా అవకాశం కల్పించాలి



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సి పి ఆర్ ఎం ఎస్ ఈ –ఎన్ ఈ మోడీఫైడ్ స్కీం సవరించిన సర్కులర్ ప్రకారం గుండె జబ్బులు, కిడ్నీ జబ్బులు, క్యాన్సర్, పక్షవాతం, ప్రమాదాలు మొదలైన క్లిష్టమైన వ్యాధులకు వైద్య ఖర్చులు అపరిమితంగా ఉండాలని కోల్ ఇండియా మాదిరిగా వెంటనే సింగరేణిలో అమలు చేయాలని కోరుతూ పి మాధవ నాయక్ కార్యదర్శి ఏ బి కే ఎం ఎస్ –బి ఎం ఎస్ సి పి ఆర్ ఎం ఎస్ ఈ –ఎన్ ఈ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు డిమాండ్ చేసారు. సింగరేణి యాజమాన్యం స్కీం లో ఉన్న రూ.8 లక్షల ప్రయోజనం పూర్తిగా ఖర్చు అయిన తర్వాత మాత్రమే అన్ లిమిటెడ్ స్కీము వర్తింప చేస్తున్నారు. ఇది మోడిఫైడ్ స్కీం యొక్క స్ఫూర్తికి విరుద్ధం కోల్ ఇండియా కార్మికులు పొందుతున్న ప్రయోజనానికి భిన్నంగా అమలు చేస్తున్న మూలాన పదవి విరమణ పొందిన సింగరేణి కార్మికులు ఎనిమిది లక్షల ప్రయోజనం ఖర్చయిన తర్వాత తదుపరి వైద్య సౌకర్యము అందక అనారోగ్యంతో బాధపడుతున్నారు. సి పి ఆర్ ఎం ఎస్ ఈ –ఎన్ ఈట్రస్ట్ బోర్డు సభ్యులుగా ఈ సమస్యపై బి ఎం ఎస్ అనేక సార్లు యాజమాన్యానికి నిర్లక్ష్య వైఖరితో అన్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు.పేర్కొన్న సి పి ఆర్ ఎం ఎస్ ఈ –ఎన్ ఈ కావున సింగరేణి యాజమాన్యం వెంటనే అవగాహన ఒప్పందం ప్రకారం ఈ పథకాన్ని వెంటనే అమలు చేయుటకు తగిన ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం కూడా మెమోరాండం డైరెక్టర్ పా కి జిఎం పర్సనల్ హనుమంతరావు ద్వారా సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి మాధవ నాయక్ కార్యదర్శి ఏ బి కే ఎం ఎస్ –బి ఎం ఎస్ మరియు సి పి ఆర్ ఎం ఎస్ ఈ –ఎన్ ఈ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు యూనియన్ నాయకులు జీవి కృష్ణారెడ్డి కార్పొరేట్ ఉపాధ్యక్షులు, పెల్లి రాజేశ్వరరావు, సుందర్, రామ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలను పరిష్కరించండి - సిఐటియు



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి వ్యాప్తంగా కార్మికుల సమస్యలపై జీ.ఎం (ఐఆర్ పిఎం) హనుమంతరావు కు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు వినతిపత్రం సమర్పించారు. కొత్తగూడెం కార్పొరేట్ ఆఫీసులో మంగళవారం సాయంత్రం నరసింహారావు వినతిపత్రం అందజేస్తూ మణుగూరు ఏరియాలో ఎం.వి. డ్రైవర్స్, ఈ.పి. ఆపరేటర్స్ గా తాత్కాలికంగా కార్మికులను వాడుకోవడాన్ని, ఎటువంటి గ్రేడ్ ఇవ్వకుండా సింగరేణి కంపెనీ జారీ చేసిన సర్కులర్ ని వెనక్కి తీసుకొని, నోటిఫికేషన్ ద్వారా మాత్రమే ఎం.వి. డ్రైవర్స్ మరియు ఈ.పి. ఆపరేటర్స్ రిక్రూట్మెంట్ చేసుకోవాలని అన్నారు. కొన్ని ఏరియాలలో డంపర్లకు టైర్లు, కొత్త టైర్లు , డోజర్లు,గ్రేడర్లు సరిచేయించాలని లేదా కొత్త ఎక్విప్మెంట్ తెప్పించాలని పేర్కొన్నారు. సింగరేణి హాస్పిటల్స్ లో కార్మికులకు సరైన వైద్యం అందక కార్పొరేట్ హాస్పిటల్స్ లో రిఫర్ చేసినప్పుడు డబ్బులు కడితే తప్ప వైద్యం చేసే పరిస్థితి లేదని , హాస్పటల్ వైద్యము పై తగిన సిబ్బందిని ఏర్పాటు చేసి పర్మినెంట్ డాక్టర్ల నియమించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ డ్యూటీకి వెళ్లిన వారికి కోల్ ఇండియాలో మాదిరిగా ఓడి క్రింద పరిగణించి ట్రాన్స్పోర్ట్ అలవెన్సు %౩% డియర్నెస్ అలవెన్సు లతోపాటు ఓవర్ టైం కూడా చెల్లించాలని , పోలింగ్ తరువాత రోజు 14వ తేదీన కూడా ఓ.డి. చెల్లించాలని ఆయన కోరారు. నేటి కోల్ పిల్లర్స్ గా 8 గంటల డ్యూటీ సమయానికి కనీసం 7 గంటల నుండి 7:30 గంటలు ఎక్విప్మెంట్ నడుపుతున్నటువంటి ఈ పి ఆపరేటర్స్ మొదటగా నడిపే భారీ యంత్రం ( బేసిక్ ఎక్విప్మెంట్) 60 టన్ డంపర్ "ఏ " గ్రేడ్ మిషనరీ కావున "ఏ " గ్రేడ్ వచ్చే వరకు ఈ.పి. ఆపరేటర్స్ కు టైం బాండ్ ప్రకారంగా గ్రేడ్ ఇచ్చి ఉత్సాహంగా పనిచేసే విధంగా సహకరించాలని అన్నారు . గత కొద్ది సంవత్సరాలుగా డి గ్రేడ్ నుండి సి గ్రేడ్ మరియు సి గ్రేడ్ నుండి బి గ్రేడ్ రాక సీనియార్టీ పరంగా మరియు ఆర్థికంగా నష్టపోతున్న వారికి న్యాయం చేసి బ్యాక్ డేట్ తో గ్రేడ్స్ ఇవ్వాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ - సిఐటియు గా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.జీ-2 అధ్యక్ష కార్యదర్శులు వినయ్, కుంట ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రాంప్రసాద్, శివ కుమార్, వక్కీల్ పల్లి మైన్ ఫిట్ కార్యదర్శి శ్రావణ్ పాల్గొన్నారు.

# మతోన్మాద పాసిస్ట్ కార్మిక వ్యతిరేక బిజెపి మిత్రపక్షాలను ఓడించండి



**-లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం నిలబడదాం.**
**-ఇండియా కూటమి గెలిపిద్దాం-ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ - ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి పి సతీష్ పిలుపు**

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద పాసిస్ట్ బిజెపి మిత్రపక్షాలను ఓడించి,లౌకిక ప్రజాతంత్ర హక్కుల కోసం ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని కోరుతూ ఈరోజు రైటర్ బస్తీలో కార్మికుల వద్ద జరిగిన మీటింగ్లో మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖున జరగబోయే 18 వ లోక్ సభ కు ఎన్నికలు జరుగుతున్నాయని, ఈ ఎన్నికల్లో బిజెపి మళ్లీ అధికారంలో రావడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నదని, గత ఎన్నికలలో ప్రజలకు . కార్మికులకుఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి నేడు తిరిగి అధికారం రావడానికి ప్రయత్నిస్తున్న బిజెపిని దాని మిత్రపక్షలను చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో బిజెపి దాని మిత్రపక్షాలు ఎన్డీఏ కూటమి అభివృద్ధిని నీతివంతమైన పాలన ఇస్తామని ఊదరగొట్టి అధికారంలోకి వచ్చిందని వచ్చిన దగ్గర నుండి కార్పొరేట్ వర్గాలసేవలలో తరించిందని,నూతన ఆర్థిక విధానాలను ప్రపంచీకరణ విధానాలను మరింత వేగవంతం చేసి అమలు జరిపిందని దేశభక్తి ముసుగు ధరించి ప్రచారం చేసుకున్నదని, కానీ దేశ ముఖ్య వనరులు ఇంధనం నౌకాశ్రయాలు విమానయనం సహజ నిక్షేపాలు ఖనిజాలన్నిటిని . ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీదేశ విదేశీ కార్పొరేట్ వర్గాలకు కారు చౌకగా కట్టబెట్టిందని విమర్శించారు.పబ్లిక్ సెక్టార్ను ధ్వంసం చేసిందని చిన్న పరిశ్రమలను మోసం చేసిందని రెండో దఫ అధికారంలోకి వచ్చాక ఈ దూకుడును మరింత పెంచిందని, తన ఆర్ఎస్ఎస్ ఎజెండా ద్వారా ఉమ్మడి సివిల్ కోడ్ చట్టం కాశ్మీర్లో 370 ఆర్టికల్, అయోధ్యలో రామాలయం ఇత్యాది తన మైనారిటీ మత వ్యతిరేక ఎజెండాను అమలు జరిపిందని, దేశంలో ప్రజల సమైక్యత సహజీవనాన్ని దెబ్బతీస్తూ విభజనను విద్వేషాలను పెద్ద ఎత్తున పెంచి పోషించిందని, మరోవైపు లాభాలలో ఉన్న ఎల్ఐసి లాంటి సంస్థలను బ్యాంకులను రైల్వేలను ప్రైవేటీకరించిందని, దేశంలో ఉన్న అశేష ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలను అమలు జరపకుండా ప్రశ్నించే వారిపై ప్రజా ఉద్యమాలపై హక్కులపై తీవ్ర అణిచివేత కొనసాగించిందని,ఎదురు తిరిగిన మేధావులపై ఉప చట్టాలు మోపి జైలుకు పంపించిందని, పాత్రికేయ స్వేచ్ఛ లేకుండా అనేక మందిని అణిచివేసిందని, ఈ రకమైన అప్రికటిత ఎమర్జెన్సీని దేశంలో కొనసాగిస్తున్నదని ఆరోపించారు. బిజెపి చర్యలను వ్యతిరేకిస్తూ మేధావులు విద్యావంతులు ప్రతిపక్షాలు వామపక్షాలు ఐక్యంగా ఈ ఎన్నికల్లో బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించాలని. కొట్లాడి సాధించుకున్న కార్మిక చట్టాలను మార్పులు చేయాలని కార్మికుల పని గంటలు 12 గంటలకు పెంచాలని తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తుందని కార్మిక హక్కులు కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని మూడోసారి అధికారంలోకి రానీయకుండా కార్మికులు ముఖ్య భూమిక పోషించాలని తగిన విధంగా మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా ఈ నెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమికి ఓటు వేసి గెలిపించాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు . జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి వై గోపాలరావు. కార్మికులు కృష్ణ నాగలక్ష్మి సంధ్య. కరుణ. భగవాన్. విజయ్. పద్మ మంగ. రామకృష్ణ. నరసమ్మ రమణ. భూషణం. శాంత. రమణ దాసు.తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార కరపత్రాన్ని విడుదల చేశారు .

## ఇల్లందు సబ్ డివిజన్లోని అంతర్ జిల్లా చెక్పోస్టులను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్






ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం నందు ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాటు చేసిన అంతర్ జిల్లా సరిహద్దు చెక్పోస్టులను తనిఖీ చేశారు.బొమ్మనపల్లి క్రాస్ రోడ్డు వద్ద,ఇల్లందు లలితాపురం చెక్ పోస్ట్ లను తనిఖీ చేసి సింగరేణి ఎయిడెడ్ హై స్కూల్ నందు స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా చెక్పోస్టుల వద్ద పనిచేసే అధికారులు మరియు సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు.పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు ,మద్యం అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా అధికారులు భాధ్యతగా వ్యవహారించాలని అన్నారు.అనంతరం ఇల్లందు పోలీస్ స్టేషన్ కు చేరుకుని,పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లు,రూట్ మ్యాప్ ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లను పూర్తిచేసినట్లు ఈ సందర్భంగా ఎస్పీ వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,సీఐ కరుణాకర్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు,ఎస్సై సందీప్ , సిబ్బంది పాల్గొన్నారు.

## బలరాం నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు పట్టణంలోని 11వార్డులో మహబూబ్ బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపును ఎన్నికల ప్రచారం ప్రారంభించారు .ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు కుంకుమ బొట్టు ,గంధం పెట్టి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీ ని మరువ వద్దని, రాహుల్ గాంధీని భారత ప్రధనమంత్రిగా చేయాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని గన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధనకార్యదర్శి గుచికొండ శ్రీదేవి, టిపిసిసి మాజీ సభ్యులు జాని, పద్మ, ఎల్లయ్య ,స్రవంతి , సిరాజు లతో పాటు 50 మంది మహిళలు ఉన్నారు.

